# సింగరేణీయుల సమాచారం

సంచిక 4/09 ఒకే కుటుంబం - ఒకే లక్ష్యం - ఒకే గమ్యం... - ఇదే సింగరేణి స్ఫూర్తి సంపుటి 46

## ప్రతి ఒక్కరిలో రక్షణ చైతన్యం వెలగాలి...



## ... ప్రతి గని రక్షణతో ఆదర్శంగా ఎదగాలి



ఛైర్మన్ లేఖ

# మీరూ ఆలోచించండి...



ప్రియమైన సింగరేణీయులకు ...

**మీతో ఈ క్రింది విషయాలపై గతంలో తెలిపిన అభిప్రాయాలను మరోసారి పంచుకోవాలనుకుంటున్నాను.**

★ రక్షణపై మనం తీసుకొంటున్న చర్యలు సంతృప్తికరంగానే ఉన్నా, ఇంకా ప్రమాదాలు జరగడం ఎంతో బాధ కలిగిస్తుంది. రక్షణ వ్యక్తిగతంగా ప్రతీ ఒక్కరు పాటించవలసిన అంశమేకాక సమిష్టిగా అవలంబించాల్సిన ఒక తప్పనిసరి విధి. రక్షణ లేని ఉత్పత్తి ఏమాత్రం మనకు సంతోషం కల్గించదు. జరిగిన పొరపాట్లనుంచి గుణపాఠాలు నేర్చుకొంటూ ప్రమాదరహిత సింగరేణిగా మన సంస్థను నిలిపి, ఉన్నత ఉత్పత్తి లక్ష్యాలను, ఉన్నత ప్రమాణాలను సాధిద్దాం.

★ మనం వ్యక్తిగతంగా మాత్రమే అత్యుత్తమంగా పని చేయడం గొప్ప పనితనం కిందికిరాదు. మనతోపాటూ ఉన్న ఇతరులతో కూడి మనం ఉత్తమంగా పని చేయడమే ఉన్నత ప్రమాణం కింద లెక్క. నామటుకు నేను బాగా పని చేస్తున్నాను. కరెక్టుగా పని చేస్తున్నాను అని సంతృప్తి చెందడం కాకుండా, తోటివారు కూడా అదే రీతిలో పనిచేసే అవకాశం కల్పించడం, సహకరించడం, కలిసి పురోగమించడం లోనే నిజమైన టీమ్ స్పిరిట్ దాగి ఉంటుంది.

★ సింగరేణి సంస్థ కేంద్ర రాష్ట్రాలు నిర్దేశించిన లక్ష్యాల మేరకు బొగ్గు ఉత్పత్తి చేస్తుంది. దీనికోసం ఓపీ గనులు, యూజీ గనుల నుంచి లక్ష్యాల ప్రకారం బొగ్గును తీస్తోంది. ఈ క్రమంలో సంస్థ పర్యావరణ, అటవీశాఖల నియమనిబంధనలు తూచ తప్పక పాటిస్తోంది. అలాగే భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపుల విషయంలో కూడా ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా అమలు జరుపుతున్నాం. ఇది ప్రభుత్వ సంస్థ, ప్రజాభీష్టం మేరకే తన కార్యకలాపాలు కొనసాగిస్తుందనీ, దీనినుంచి తీసే ప్రతీ టన్ను బొగ్గు దేశ ప్రగతికే వినియోగించబడుతోందని గమనించగోరుతున్నాను.

★ సమర్థంగా పని చేద్దాం – ఉత్పత్తి వ్యయం తగ్గిద్దాం : ఇతర దేశాల్లో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో వినియోగించే భారీయంత్రాల పనితీరును పరిశీలిస్తే అవి ఏడాదికి 6,000 గంటల వరకూ పనిచేస్తున్నట్లు గమనించబడింది. అదే సింగరేణిలో చూస్తే ఇది సగటున 3,000 నుండి 4,000 గంటల వరకే ఉంది. అలాగే మనతోపాటు పనిచేస్తున్న ఆఫ్ లోడింగ్ పనివారు రోజుకి తమ యంత్రాలతో సగటున 21 గంటలు పనిచేస్తుండగా మనం అవే యంత్రాలతో అదే పని పరిస్థితుల్లో 10.30 గంటలు మాత్రమే పనిచేయిస్తున్నాం. కాబట్టి మనకి టన్నుకి 120 రూపాయలు ఖర్చు అవుతుంది. ఇదే పనికి మనం కాంట్రాక్టరుకు పే చేస్తున్నది 80 రూ॥లు మాత్రమే. ఈ విషయంలో ప్రతీ ఒక్కరూ ఆలోచించాల్సింది ఏమిటంటే శిక్షణ, అనుభవం, అంకిత భావం గల మన సింగరేణి ఉద్యోగులు కూడా మెషినరీతో కనీసం 20 గంటలు పనిచేయించలేరా? అలా చేస్తే మన ఖర్చు కూడా క్యూబిక్ మీటరుకు 80 రూ॥లు అవడమేకాక, ఉత్పత్తి వ్యయం తగ్గి లాభాలు గడించగలం కదా! ఇది ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ఇంకా కొత్త హెచ్.ఇ.ఎం.ఎం. యంత్రాలు, ఇతర మెషినరీ మనం కొనుగోలుచేస్తే ఓవర్ బర్డెన్‌లో ఎక్కువ భాగం మనమే తీయగలం. అలాగే భూగర్భ గనుల విషయానికి వస్తే మన ఎస్.డి.ఎల్స్, ఎల్. హెచ్.డి.ల సగటు వినియోగం రోజుకి 8–9 గంటలు మాత్రమే ఉంటోంది. దీన్నికూడా మనం 15 గంటలకు పెంచుకోగలగాలి. ఎందుకంటే మన ప్రస్తుత టన్ను ఉత్పత్తి వ్యయం రూ.2021 ఉంది. దీన్ని సుమారు 1700 రూ॥ల వరకు తగ్గించుకోగలగాలి. ఇందుకోసం మన యాంత్రిక, మానవ వనరులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవలసిన బాధ్యత మనపై ఎంతో ఉంది.

పై విషయాలపై ఆలోచిస్తారని కోరుతున్నాను.

**జై సింగరేణి, జైహింద్**

ఎస్. నర్సింగ్‌రావు
ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్

# సింగరేణీయుల సమాచారం

ఎడిటోరియల్ సంచిక : 4/2009 సంపుటి : 47

## ఆశయాల సాధనకు ఆలోచనొక్కటే చాలదు

ఉన్నత శిఖరాలు చేరాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అది ఓ గొప్ప ఆశయం. ఈ ఆశయం సాఫల్యం కావాలంటే కేవలం ఆలోచిస్తూ కూర్చుంటే సాధ్యం కాదు. ఆలోచనకు ప్రణాళిక కావాలి. ప్రణాళిక అమలుకు కార్యాచరణ కావాలి. కార్యాచరణకు చొరవ, తెగువ, పట్టుదల కావాలి. అడుగడుగునా ఎదురయ్యే ఆటంకాలను ఎదుర్కొనేందుకు యుక్తి కావాలి, శక్తీ కావాలి. ఇవన్నీ అవసరానికనుగుణంగా వినియోగిస్తూ ముందు కెళ్లినప్పుడే విజయం సిద్ధిస్తుంది. చేరాల్సిన శిఖరాలను చేరుకోగలుగుతాం.

ఈ ప్రయాణంలో ప్రతీ అడ్డంకిని ఒక అవకాశంగా మలచుకొని ముందడుగు వేయాలి. ఏ విజయ చరిత్ర చూసినా ఇవన్నీ మనకు కనిపిస్తాయి. వ్యక్తికైనా, సంస్థకైనా నిరంతర కృషే వారి విజయానికి మూలం అని ప్రతి ఒక్కరు గ్రహించాలి.

ఎస్. చంద్రశేఖర్, సి.పి.ఆర్.ఓ.
ఎడిటర్-ఇన్-చీఫ్

## లో.ప.లి.పే.జీ.ల్లో

**మన సింగరేణి** 2
రిటైర్ అవుతున్న కార్మికులకు చివరి రోజే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లింపు
విజయవంతంగా అమలు – పెన్షన్ అదాలతుల నిర్వహణ

**2009లో మన విజయం** 3
రూఫ్ బోల్టింగ్‌లతో కూడిన అధునాతన రోడ్ హెడర్

**కార్మికశ్రేణి** 4
మైన్ మేనేజ్‌మెంట్ సిస్టం – దశాబ్ది సమీక్షా సమావేశం;
కొత్తగూడెంలో ఉద్యోగుల కోసం న్యాయ అవగాహనా సదస్సు;
సింగరేణివ్యాప్తంగా 43వ 'ఇంజనీర్స్ డే' కీ॥శే॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళి.

**స్ఫూర్తిదాయకం** 5
వరదబాధితులకు 10 వేల రూపాయలు విరాళం ఇచ్చిన ఉద్యోగి శ్రీ పప్పులజాన్;
సింగరేణికి వన్నెతెచ్చిన విద్యాకుసుమాలు – ఎంసెట్ మెడిసన్ విభాగంలో ఇల్లందు జె.కె.ఒ.సి. ఉద్యోగుల పిల్లల జయకేతనం.

**సమీప గ్రామాలు** 6
మణుగూరు ఓ.సి.–2 విస్తరణకు శ్రీరంగాపురం వాసుల అంగీకారం;
సత్తుపల్లి ఓసీ గని పరిసర గ్రామాల్లో చేపట్టిన కార్యక్రమాలు.

**సమీప గ్రామాలు** 7
10 అగర్‌బత్తీ తయారీ యూనిట్లకు బ్యాంకు పాస్ పుస్తకాల పంపిణీ; కొత్తగూడెం ఏరియా పెనగడపలో నెలకు రెండుసార్లు ఉచిత సంచార వైద్యశిబిరం; ఒంటిమామిడి, దాంపూర్ గ్రామాలలో ఆటస్థలాల ఏర్పాటు, క్రీడా సామాగ్రి పంపిణీ; ఇల్లందులో ఉచిత మెడికల్ క్యాంప్.

**రక్షణ చైతన్యం** 8
రక్షణతో ఉత్పత్తి తీస్తేనే గర్వకారణం – ఛైర్మన్ సందేశం – రక్షణ విజేతలు వీరే;
సింగరేణి వ్యాప్తంగా 44వ రక్షణ వారోత్సవాలు.

**దేశప్రగతికి మనవంతు బాధ్యతను సమర్థంగా నిర్వహిద్దాం** 9
సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో ఘనంగా జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల చిత్రాలు.

**వరద బాధితులకు సింగరేణి ఆపన్న హస్తం ఫోటో ఫీచర్ (సెంటర్‌స్ప్రెడ్‌లో)** 10
సింగరేణీయుల విరాళం రు.3.5 కోట్లు– ముఖ్యమంత్రి సహాయనిధికి అందచేత;
మనం చేసిన కార్యక్రమాల వివరాలు.

**కార్మికలోకం** 12
కార్మికుల సౌకర్యార్థం తేలిక బరువుగల ఆధునిక క్యాప్ ల్యాంపుల కొనుగోలు;
మందమర్రిలో దసరా ఉత్సవాలు–బతుకమ్మ పండుగ;
కొత్తగూడెం ఏరియా కాలనీ ప్రాంతాల్లో మొక్కల పంపిణీ.

**సింగరేణి విద్య** 13
మణుగూరు హైస్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం;
రామగుండం–3 ఏరియానుంచి ఐ.ఐ.టి. సీట్లు సాధించిన 6గురు ఉద్యోగుల పిల్లలు.

**ఆరోగ్యమే మహాభాగ్యం** 14
మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది

**ఏరియాల విశేషాలు** 15
బాలల దినోత్సవం సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా ప్రతిభా పాటవ పోటీలు;
మందమర్రిలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఉద్యోగాల కోసం శిక్షణ; భూపాలపల్లిలో మహిళా అక్షరాస్యత.

**ఏమనుకుంటున్నారు?** 16
సింగరేణి సమీప గ్రామాలకు కంపెనీ సేవలు ప్రశంసనీయం – ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు

**భూభ్రమణం** 17
జాతీయ బొగ్గు పరిశ్రమ విశేషాల సమాహారం

**జోక్స్- కవితలు (18), లేఖలు (19), పాత జ్ఞాపకాలు (20)**

ఎడిటర్–ఇన్–చీఫ్ ఎస్. చంద్రశేఖర్, Chief Public Relations Officer
ఎడిటర్ గణాశంకర్ పూజారి, Communication Co-ordinating Officer
అసోసియేట్ ఎడిటర్స్ డి.వి. సుబ్బారావు, Public Relations Assistant, శ్రీమతి జె. సావిత్రి, Spl. Gr. Clerk

ఈ పత్రికను మన వెబ్‌సైట్‌లో కూడా చూడవచ్చు : www.scclmines.com
ఈ పత్రికపై మీ అభిప్రాయాలను మాకు మెయిల్ చేయండి : E-mail: sccl.samacharam@scclmines.com

# రిటైర్ అవుతున్న కార్మికులకు చివరిరోజే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లింపు

## ✻ విజయవంతంగా అమలు ✻ పెన్షన్ అదాలతుల నిర్వహణ.

రిటైర్ అయిన ప్రభుత్వ లేదా ప్రభుత్వరంగ ఉద్యోగి తనకు రావల్సిన పైసలు (గ్రాట్యుటి, పి.ఎఫ్., పెన్షన్ ఇతరాలు) గురించి కాళ్లు అరిగిపోయేలా కార్యాలయాల చుట్టూ తిరగడం గురించి మనం వింటూనే ఉంటాం. రిటైర్డు ఉద్యోగుల వెతలపై కథలు, నాటికలు వంటివి కూడా మన తెలుగునాట బహుళ ప్రాచుర్యం పొందివున్నాయి.

రిటైర్ అయిన కార్మికుడి పట్ల సరైన దృక్పథం లేకపోవడం, చిన్నచూపుతో వ్యవహరించడమే దీనికి కారణం. అయితే ఈ దుష్ట సాంప్రదాయాన్ని కాలరాసి, రిటైర్డ్ కార్మికుల వెతలకు చరమగీతం పాడుతూ వినూత్న పద్ధతులకు శ్రీకారం చుట్టి అందరినీ ఆశ్చర్యానికీ, ఆనందానికి గురిచేస్తోంది మన సింగరేణి కాలరీస్ కంపెనీ. మనం గమనించాల్సింది ఏమిటంటే ఒక ప్రభుత్వరంగ సంస్థ కావడమే! ఉద్యోగుల సంక్షేమానికి ఉన్నత శ్రేణి యాజమాన్యానికి చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ రంగ సంస్థలలో కూడా ప్రశంసాపూర్వక మార్పులు ఎన్నో తీసుకురావచ్చని రుజువు చేస్తోందీ సంస్థ!

ఇక వివరాల్లోకి వెళ్తే, మన సంస్థ ఇక్కడ పనిచేసి రిటైర్ అవుతున్న కార్మికుల వెతలను గుర్తించి, వీటి శాశ్వత, సత్వర పరిష్కారానికి పలురకాల నిర్మాణాత్మక చర్యలు చేపట్టింది. వీటివలన రిటైర్ అవుతున్న కార్మికునికి అతని చివరి వర్కింగ్ డే (పనిరోజు) నాడు జరిగే వీడ్కోలు సమావేశంలోనే అతనికి చెల్లించాల్సివున్న గ్రాట్యూటీ, సి.ఎం.పి.ఎఫ్. పెన్షన్ వంటివి అందజేస్తోంది.

సాధారణంగా వీటిని పొందడానికి 3 నుంచి 6 నెలల సమయం పడుతుండేది. దీనివలన రిటైరయిన కార్మికులు, వారి కుటుంబసభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండేవారు. రిటైరయిన కార్మికునికి ఏ ఏ పద్ధతుల్లో ఎంతెంత సొమ్ము వస్తుందో తెలియని పరిస్థితి ఉండేది. కనుక రిటైర్ అయిన కార్మికుడు తన తదుపరి జీవితాన్ని సరిగ్గా ప్లాను చేసుకొనే అవకాశం ఉండేది కాదు. ఇంతే కాక రిటైర్ అయిన ఉద్యోగి తీవ్ర మానసిక వేదనకు గురవుతుండేవాడు. తనకు రావల్సిన బకాయిలకోసం కంపెనీలోని పర్సనల్ శాఖ, అకౌంట్స్‌శాఖతోపాటు సి.ఎం.పి.ఎఫ్., పెన్షన్ కోసం సి.ఎం.పి.ఎఫ్. కార్యాలయం చుట్టూ తిరగాల్సివస్తుండేది. ఒక పక్క ఉద్యోగం నుంచి దిగిపోయి, సంస్థతో అనుబంధం తెగిపోయిన బాధ, నెలవారీ ఆదాయం కోల్పోయానన్న దిగులుకుతోడు తనకు రావాల్సిన బకాయిలకోసం తన కార్యాలయంలోనే పరాయివ్యక్తిగా దేబిరించడం ఎంతో వేదనకు గురి చేస్తుండేది.





**మరి మన కంపెనీ ఏం చేసింది?**

వారి స్థితిని గమనించిన సింగరేణి యాజమాన్యం పై సమస్య పరిష్కారానికి కొన్ని నిర్దిష్టమైన చర్యలు చేపట్టింది. ప్రతి ఏరియాలోనూ రిటైరయిన/ రిటైర్ కానున్న కార్మికుల కోసం ఒక ప్రత్యేక విభాగాన్ని తెరిచింది. ఇదే ఏరియా టెర్మినల్ బెనిఫిట్ సెల్. దీనిలో ఒక పర్సనల్ శాఖ అధికారి, ఒక అకౌంట్స్ అధికారి, ఒక క్లర్కును నియమించారు. ఈవిధంగా 11 ఏరియాలలో 11 సెల్స్‌ను ఏర్పాటు చేశారు. కార్మికుడు రిటైరు కాబోతున్న నెలలోనే అతనికి సంబంధించిన గ్రాట్యుటీ లెక్కగట్టడం, అలాగే కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం వారితో సంప్రదించి సి.ఎం.పి.ఎఫ్. సొమ్ము చెక్కులు సిద్ధపరచడం, నెలవారీగా చెల్లించాల్సిన పెన్షన్ (పి.ఎం.పి.ఎఫ్.)ను నిర్ధారించి, సదరు పత్రాలను తయారు చేయడం వంటి పనులను ఏటిబీ సెల్స్ నిర్వహిస్తున్నాయి.

ఫలితంగా కార్మికుడు రిటైరు అవుతోన్న చివరిరోజునే అతని చేతిలో గ్రాట్యుటీ సొమ్ము, సి.ఎం.పి.ఎఫ్. చెక్కు, పెన్షన్ పత్రాలు పెడుతున్నారు. దీనితో కార్మికుల ఆనందానికి అవధులు లేకుండా పోతోంది. గతంలో నెలల తరబడి వివిధ ఆఫీసుల చుట్టూ తిరిగిన కార్మికులు నేడు సింగిల్ విండో పద్ధతిలో టెర్మినల్ బెనిఫిట్స్ పొందడంపై హర్షాతిరేకం ప్రకటిస్తున్నారు.

ఈ ఏడాది అంటే 2009-10 జూలై నుంచి నవంబర్ నెల వరకూ ఈవిధంగా పదవీ విరమణ రోజునే సి.ఎం.పి.ఎఫ్., పెన్షను, గ్రాట్యుటీలను అందచేసిన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి. జూలైలో 83 మంది పదవీ విరమణ చేయగా 76 మందికి చివరి పని దినానే అన్నీ చెల్లించారు. 7 గురి సెటిల్‌మెంట్లు కోర్టు కేసుల కారణంగా జరగలేదు.

2009 ఆగస్టులో 59 మందికి 58 మంది, సెప్టెంబర్‌లో 62 మందికి 62 మంది, అక్టోబర్‌లో 48 మందికి 47 మంది, నవంబర్‌లో 48 మందికి 47 మందికి సెటిల్‌మెంట్లు జరిపారు. జరగని కేసులేమైనా ఉంటే అవి సాంకేతిక కారణాలు, కోర్టు కేసుల వంటివే ప్రధానంగా ఉన్నాయి.

**ఇంకా ఏం చేస్తున్నారు?**

ఏ.టి.బి. సెల్స్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. రిటైర్ కాబోయే కార్మికుల సౌకర్యార్థం తెలుగులో ఒక సమాచార దర్శినిని

ప్రచురించారు. దీన్ని ముందస్తుగానే కార్మికులకు ఇస్తున్నారు. తద్వారా కార్మికునికి తనకు రాబోయే సొమ్ముల గురించి, సమర్పించాల్సిన పత్రాల గురించి సమగ్ర అవగాహన ఉంటోంది. అంతేకాదు 3 నెలల ముందుగానే రిటైర్ కాబోతున్న కార్మికుల జాబితాను సిద్ధం చేసుకొని వారి పూర్వ రికార్డులు తెప్పించుకోవడం, చివరి సెటిల్‌మెంట్స్‌కు సంబంధించి ఏర్పాటు చేయడం పర్యవేక్షిస్తున్నారు. సి.ఎం.పి.ఎఫ్. (పి.ఎఫ్.) ఖాతా పుస్తకాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయిస్తున్నారు. అలాగే ఆదాయం పన్ను అంచనా, ఫామ్-16 తయారు, పన్నుల చెల్లింపులు, మినహాయింపులు పరిశీలిస్తూ కార్మికులకు పన్ను మినహాయింపుల గురించి పొదుపు మార్గాలు సైతం వివరిస్తున్నారు.

కాలరీస్ ప్రాంతానికే ప్రావిడెంట్‌ఫండ్ కార్యాలయం తరలింపు యాజమాన్యం వారి చిత్తశుద్ధికి మరో నిదర్శనం. ప్రావిడెంట్‌ఫండ్ కార్యాలయాన్ని కాలరీస్ ప్రాంతానికే తరలించడం, గతంలో రీజినల్ సి.ఎం.పి.ఎఫ్. కార్యాలయం హైదరాబాద్‌లో ఉండేది. దీనివలన కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పదవీ విరమణ చేసిన కార్మికులు హైదరాబాద్ దాకా వచ్చి, తమ సెటిల్‌మెంట్ల గురించి అడగాల్సి వచ్చేది. ఒకటికి పదిసార్లు తిరగాల్సివచ్చేది. దళారీల బెడద కూడా ఎక్కువగానే ఉంటుండేది. ఉత్తర ప్రత్యుత్తరాలతో నెలల తరబడి కాలం కరిగిపోతుండేది. దీన్ని నివారించడానికి కార్మికసంఘాలు సి.ఎం.పి.ఎఫ్. కార్యాలయం రామగుండం ఏరియాలోనే ఉండాలని డిమాండ్ చేసి కార్మిక మంత్రిత్వశాఖతో ఒప్పించారు. కార్యాలయం ఉద్యోగులు స్థలమార్పిడికి ఒప్పుకోకపోవడంతో పరిస్థితి సంక్లిష్టమైంది. కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం కార్యాలయం తరలింపుకు తనవంతు బాధ్యత నిర్వహించడమే కాక రామగుండంలో భవనాలు, క్వార్టర్లు కేటాయించి సిబ్బంది కొరత తీర్చడానికి కంపెనీ తన సిబ్బందిని కూడా డిప్యూట్ చేసింది. దీంతో కార్మికుల పదవీ విరమణ బెనిఫిట్స్ సత్వరం సెటిల్ చేయడానికి వీలు కలిగింది. లోక్ అదాలత్ మాదిరిగా పెన్షన్ అదాలత్‌లు కూడా నిర్వహించడం వంటివి కార్మికుల అభిమానాన్ని చూరగొన్నాయి.

మొత్తం మీద చూస్తే సింగరేణి సంస్థ రిటైర్ అవుతున్న, అయిన కార్మికుల కోసం అవలంబిస్తున్న పద్ధతులు, తీసుకుంటున్న చర్యలు బహుదా ప్రశంసనీయమనీ ఈ ప్రభుత్వ సంస్థ పనితీరును ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు కూడా ఆదర్శంగా తీసుకొని అమలు జరిపితే, రిటైర్ అయ్యే కార్మికులు ఆనందంగా తమ తదుపరి జీవితాన్ని అనుభవించే అవకాశం కలుగుతుందనీ ఉద్యోగులు అంటున్నారు.

# రూఫ్ బోల్టింగ్ సదుపాయం కలిగిన అధునాతన రోడ్ హెడర్



జి.డి.కె.-10 ఎ గనిలోని లాంగ్‌వాల్ ప్యానెల్లను అభివృద్ధి చేయుటకు M/s. DOSCO Overseas Engineering Limited, UK వారు సప్లై చేసిన రెండు ఎల్.హెచ్-1400 రోడ్ హెడర్లు జిడికె-10ఎ మైన్‌కు వచ్చినవి. ఒక్కొక్క రోడ్ హెడర్ విలువ 27,25,131 యు.ఎస్. డాలర్లు రు.13,62,56,550/-లు యు.కె. నుండి నలుగురు DOSCO ఇంజనీర్లు మరియు టెక్నీషియన్లు జిడికె-10ఎ మైన్‌కు వచ్చి ఇక్కడే వీటిని అసెంబుల్ చేశారు. ఇందులో ఒక రోడ్ హెడర్‌ను పంచ్ ఎంట్రీకి మరి ఒక రోడ్ హెడర్‌ను జిడికె-10ఎ గనిలోనికి ఇటీవల పంపించారు.

ఈ అధునాతనమైన రోడ్ హెడర్‌కు రూఫ్ బోల్టింగ్ మిషన్ కూడా అనుసంధానించబడినది. దానితో రూఫ్ సపోర్టు కూడా చేయవచ్చు. ఇందులో హార్డ్‌రాక్‌ను కట్ చేయు అరేంజ్‌మెంట్ కూడా కలదు. ఫేసులో దుమ్ము, ధూళి లేవకుండా వాటర్ స్ప్రెయింగ్ అరేంజ్‌మెంటు కూడా ఇందులో కలదు. ఇది కట్ చేసిన బొగ్గు ఆటోమేటిక్‌గా మిషన్ వెనక్కి వెళ్ళి దీనితో అనుసంధానించిన బ్రిడ్జి బెల్టు కన్వేయర్ ద్వారా మెయిన్ కన్వేయర్ బెల్టు మీద పడుతుంది.

ఈ యంత్రములో రక్షణకు సంబంధించి అన్ని జాగ్రత్తలు అనగా మిథేను గ్యాసు డిటెక్టర్ మరియు రూఫ్ బోల్టింగ్ చేసేముందు టెంపరరి సపోర్టు చేయుటకొరకు ఏర్పాట్లు కలిగియున్నది. కావున కార్మికులకు శారీరక శ్రమ కూడా తగ్గే అవకాశముంది. తక్కువ శ్రమతో ఎక్కువ ప్రోగ్రెస్ సాధించే అవకాశముంది. ఇప్పటివరకు ఉన్నటువంటి రోడ్ హెడర్ యంత్రాల ద్వారా నెలకి 150 మీటర్ల ప్రోగ్రెస్ సాధిస్తుండగా ఈ నూతన యంత్రాల ద్వారా నెలకి 300 మీటర్లు ఆపై ప్రోగ్రెస్ సాధించే అవకాశముంది. తద్వారా లాంగ్‌వాల్ పానల్స్ సరియైన సమయానికి సిద్ధము చేసే అవకాశము కలదు.

ఈ మిషన్ యొక్క ఆపరేషన్ మెయింటెనెన్స్ కొరకు ప్రతి మిషన్‌కు 6గురు చొప్పున 15 రోజులపాటు DOSCO కంపెనీవారు యు.కె.లో శిక్షణ పొందారు.

DOSCO కంపెనీ ఇంజనీర్లు / టెక్నీషియన్లు 6 వారాలపాటు మన వద్ద ఉండి వాటిని ఆపరేట్ చేయుటకు కావలసిన మెలకువలను, సూచనలను మన ఆపరేటర్లకు ఇస్తున్నారు.



## మైన్ మేనేజ్‌మెంట్ సిస్టం - దశాబ్ది సమీక్షా సమావేశం




రామగుండం లోని సెప్టెంబర్ 9న మైన్ మేనేజ్‌మెంట్ సిస్టం - దశాబ్ది సమీక్షా సమావేశాన్ని "ఎ ట్రస్టెడ్ టూల్ ఓవర్ ఎ డికేడ్'' పేరిట నిర్వహించారు. ఈ సమావేశానికి మన ఛైర్మన్ & ఎం.డి. శ్రీ ఎస్.నర్సింగ్‌రావు ఐ.ఎ.ఎస్., ముఖ్యఅతిథిగా హాజరు కాగా మన డైరెక్టర్లు శ్రీ జె.వి.దత్తాత్రేయులు, శ్రీ ఇ.వి.కృష్ణారెడ్డి, శ్రీ డి.ఎల్.ఆర్.ప్రసాద్, శ్రీ కె.వి.రమణ, ఐ.ఎ.ఎస్., శ్రీ ఐ.వి.ఎన్.ప్రసాదరావులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. పదేళ్ల క్రితం కొత్తగూడెం 5బి ఇంక్లైన్, మణుగూరు ఓసి-2 గనుల్లో అన్ని రకాల గని నిర్వహణ పనులను కంప్యూటర్ ద్వారా చేయడం ప్రారంభించి సింగరేణిలో మైన్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎం.ఎం.ఎస్)కు శ్రీకారం చుట్టారు. ఇప్పుడు అన్ని గనుల్లోనూ కంప్యూటరీకరణ పూర్తయింది. ఎం.ఎం.ఎస్. ప్రారంభించి దశాబ్దకాలం పూర్తయిన సందర్భంగా ఈ సమావేశాన్ని నిర్వహించారు. రిటైర్డ్ సి.జి.ఎం., ఐ.ఇ.డి. శ్రీ నారాయణరాజును ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు. ఇంకా దీనిలో రామగుండం, బెల్లంపల్లి రీజియన్ల జనరల్ మేనేజర్లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఎమ్.ఎమ్.ఎస్. ప్రారంభమైన పిదప పని విధానాల్లో వచ్చిన మార్పులు - సమయం వృధా కాకుండా ఉత్పత్తి ఉత్పాదనల్లో సాధించిన ప్రగతి గురించి వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న అధికారులు, సూపర్‌వైజర్లు, ఆఫీస్ సూపరింటెండెంట్లు తమ అనుభవాలను సమావేశంలో వెల్లడించారు. అనంతరం జరిగిన ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథితోపాటు డైరెక్టర్లందరూ ప్రసంగించారు. తొలుత జి.యం (ఐ.టి.) శ్రీ భాస్కర్‌రావు స్వాగతం పలుకగా, డి.జి.ఎం. (పర్సనల్) ఆర్.జి.-1 శ్రీ కె.ఎస్.వి.రంగప్రసాదరావు వందన సమర్పణ చేశారు.



## కొత్తగూడెంలో ఉద్యోగుల కోసం న్యాయ అవగాహనా సదస్సు



సింగరేణి ఉద్యోగులు తమ సంస్థకు సంబంధించిన చట్టాల గురించే కాక, ఇతర న్యాయ, చట్టపరమైన అంశాలపై కనీస అవగాహన కలిగి ఉండాలన్న ఉద్దేశ్యంతో కొత్తగూడెం ఏరియాలో సెప్టెంబర్ 24న ఒక సదస్సును నిర్వహించారు. సి.జి.ఎం. (పర్సనల్) శ్రీ ఎం.గంగిరెడ్డి, ఏరియా జి.ఎం. శ్రీ సి.హెచ్.విజయారావులు సదస్సు ఏర్పాటు ఉద్దేశాన్ని వివరించారు. ఈ సదస్సులో కొత్తగూడెం 5వ అడిషనల్ జిల్లా జడ్జి శ్రీ కె.రంగారావు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ జడ్జి శ్రీ ఎ.పార్థసారథి, సీనియర్ ప్రిన్సిపల్ జడ్జి శ్రీ టి. సూర్యనారాయణ తదితరులు అనేక రకాల చట్టాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. కార్మికులు, వారి కుటుంబసభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. కార్యక్రమంలో ఇంకా అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ బి.వెంకటరమణ, 2వ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ అబ్దుల్ జావేద్, ఎ.జి.ఎం. (పర్సనల్) శ్రీ సి.సింహాచలం, డి.జి.ఎం. (పర్సనల్) శ్రీ ఎల్.వి.ఎన్.శర్మ, సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా దత్తాత్రేయులు, ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి సోనియా విజయారావు తదితరులు పాల్గొన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమం ఏర్పాటుపై అందరూ తమ హర్షం ప్రకటించారు.



## సింగరేణి వ్యాప్తంగా 43వ "ఇంజనీర్స్ డే" కీ॥శే॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళి



సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి 149వ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 15న కొత్తగూడెంలోని హెడ్ ఆఫీస్ ఎదురుగా ఉన్న విశ్వేశ్వరయ్య పార్కులో సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి కాంస్య విగ్రహానికి సంస్థ డైరెక్టర్లు, చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లు, ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా డైరెక్టర్ (ప్లానింగ్& ప్రాజెక్ట్స్) శ్రీ డి.ఎల్.ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ 101 సంవత్సరాలు జీవించిన సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జీవితంలో ఆయన నమ్మిన సిద్ధాంతాలైన సమయపాలన, దీర్ఘకాలిక ప్రణాళిక, విషయ నిబద్ధత అనే అంశాలకు ప్రాధాన్యత నిచ్చారని అన్నారు. నేటి ఇంజనీర్లందరూ ఆయన అడుగు జాడల్లో నడిచి జాతి నిర్మాణానికి అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంకా డైరెక్టర్ (ఇ అండ్ ఎమ్) శ్రీ ఐ.వి.ఎన్.ప్రసాదరావు, డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్) శ్రీ కె.వి.రమణ, ఐ.ఎ.ఎస్., ప్రసంగించారు. అలాగే మణుగూరులో జరిగిన కార్యక్రమంలో సి.ఎం.ఒ.ఎ. అధ్యక్షులు శ్రీ ఎం.ఎస్. వెంకటరామయ్య, రామగుండం-2లో జరిగిన కార్యక్రమంలో జి.ఎం. శ్రీ జి.రాజేందర్ రెడ్డిలు కీ॥శే॥ శ్రీ విశ్వేశ్వరయ్యకు నివాళులర్పించారు. మిగిలిన ఏరియాల్లో కూడా ఇంజనీర్స్ డే జరుపుకున్నారు.



## వరదబాధితులకు 10 వేల రూపాయలు విరాళం ఇచ్చిన ఉద్యోగి శ్రీ పప్పులజాన్

**రాష్ట్రంలో అక్టోబర్ 2009లో అకాలవరదల వలన కలిగిన నష్టాలను చూసి మణుగూరు ఏరియాకు చెందిన పప్పుల జాన్ అనే ఉద్యోగి 10 వేల రూపాయల విరాళాన్ని ప్రకటించాడు. సాటి మనుషులపై ప్రతి ఒక్కరు ప్రేమ, కరుణ కల్గి ఉండాలన్న ఆలోచనతోనే తాను ఈ విరాళాన్ని అందజేశానని జాన్ ప్రకటించాడు. జాన్ వితరణపై మన ఛైర్మన్ అండ్ ఎం.డి. తన హర్షాన్ని ప్రకటిస్తు ఒక ప్రశంసా పూర్వక లేఖను జాన్‌కు పంపించారు. జాన్ వృతిరీత్యా ఆపరేటర్ అయినప్పటికీ తన కుటుంబంనుంచి వారసత్వంగా వస్తున్న మూలికావైద్యాన్ని కూడా కొనసాగిస్తూ అనేకమందికి సేవలందిస్తున్నాడు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.**



మణుగూరు మండల పరిధిలోని పగిడేరు అనబడే మారుమూల కుగ్రామంలో జన్మించిన శ్రీ పప్పుల జాన్ ఉద్యోగరీత్యా మణుగూరులో స్థిరనివాసం ఏర్పాటు చేసుకొని పి.కె.ఓ.సి-2లో ఇ.పి. ఆపరేటర్‌గా పనిచేయు చున్నారు. జాన్‌గారికి భార్య, నలుగురు పిల్లలు (ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు) జాన్ (45 సం॥లు) తాత, తండ్రి ఆయుర్వేద వైద్యంలో ఎంతో పేరు గడించారు. వారి వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని జాన్‌కూడా డ్యూటీ టైం తర్వాత అడవికెళ్ళి వనమూలికలు సేకరించడమేగాక, పెరటి మొక్కలతోకూడా మందుల తయారుచేస్తూ సింగరేణీయులకు, పరిసరగ్రామాల ప్రజలకు ఇతర జిల్లావాసులకు కూడా షుగర్, బీ.పి., ఆస్తమా తదితర దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయడమేగాక, సంతానసాఫల్యానికి కూడా తనమందుల ద్వారా సత్ఫలితాలు సాధించారు.

మరీ ముఖ్యంగా స్థానిక ఎస్.టి.హోమ్‌కు చెందిన యువతి కుమారి అరుణకు 2 కిడ్నీలు చెడిపోయి, కార్పొరేట్ ఆస్పత్రుల డాక్టర్లు కూడా నయం కాదన్న సందర్భంలో, జాన్ తన వైద్యంతో ఆ అమ్మాయికి పూర్తి స్వస్థత చేకూర్చి అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేశారు. ఆ విషయమై అప్పటి జి.యం. శ్రీ విజయసారధి జాన్‌కు ఔషధాల తయారీ నిమిత్తం ఒక ప్రత్యేక గది నిర్మింపజేయడం జరిగింది. హైదరాబాద్‌నుండి కొన్ని ప్రముఖ ఆయుర్వేద కంపెనీల ప్రముఖులు మణుగూరు విచ్చేసి, జాన్ తయారుచేస్తున్న వనమూలికల ఔషధాలు, చేస్తున్న వైద్యసేవలగురించి తెలుసుకొని మెచ్చుకోవడం జరిగింది. తనకు వచ్చిన 10,000 రూ॥లను (లాభాలబోనస్) వరదబాధితుల సహాయార్థం ఇచ్చేసి తన వితరణ చాటుకున్న పప్పుల జాన్ అందుకుగాను సింగరేణి ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ గారినుండి, ప్రభుత్వ రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నుండి ప్రశంసాపత్రాలు పొందడం జరిగింది. సింగరేణి సేవా సమితి స్ఫూర్తితో నిరుపేదలకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నానని జాన్ చెప్తుతున్నాడు.

## సింగరేణికి వన్నెతెచ్చిన విద్యాకుసుమాలు - ఎంసెట్ మెడిసిన్ విభాగంలో ఇల్లందు జె.కె.ఓ.సి. ఉద్యోగుల పిల్లల జయకేతనం

ధృడసంకల్పం, కృషి, పట్టుదలలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల బోధన తోడుంటే ఎంతటి ఉన్నతశిఖరాలకైన చేరుకోవచ్చని నిరూపించారు ఇల్లందు జె.కె.ఓ.సి. ఉద్యోగుల పిల్లలు.



కె.శశిధర్

జులై 20వ తేది నుండి 24వ తేది వరకు జరిగిన ఎంసెట్ మెడిసిన్ విభాగం కౌన్సిలింగ్‌లో, ప్రతిష్ఠాత్మకమైన వైద్య విద్యా విభాగంలో ఒక్క జె.కె.ఓ.సి. కే చెందిన ముగ్గురు ఉద్యోగుల పిల్లలు మెడిసిన్/ఎంబిబిఎస్‌లో సీట్లు సాధించి జె.కె.ఓ.సి.కే గర్వకారణంగా నిలిచారు. ఉస్మానియా రీజియన్ (హైదరాబాద్ జంటనగరాలతోపాటు తెలంగాణాలోని పది జిల్లాలు)కు కేటాయించబడిన 1000 సీట్లలో విద్యార్థులు ఈ సీట్లను సాధిచడం ఎంతో గర్వకారణం. జె.కె.ఓ.సి. ఉద్యోగుల పిల్లలు ఒకేసారి ఇంతమంది మెడిసిన్ సీట్లు సాధించడం ఇదే ప్రథమం.



ఎం.రాజశేఖర్

తమలో ఒకరైన సింగరేణి ఉద్యోగుల పిల్లలు ఒకేసారి ఇంతమంది మెడిసిన్‌లో సీట్లు సాధించడం పట్ల కార్మిక కుటుంబాలలో ఆనందం వెల్లివిరుస్తున్నది. సింగరేణి మాతకు పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా జె.కె.ఓ.సి. ఉద్యోగుల పిల్లలు ఎం.రాజశేఖర్, తండ్రి శ్రీ ముమ్మడి రాంబాబు జె.కె.ఓ.సి.లో జనరల్ మజ్దూర్, మరో విద్యార్థి కె.శశిధర్ తండ్రి శ్రీ కేధారి జె.కె.ఓ.సి. ఇ.పి. ఫిట్టర్ కాగా మరో విద్యార్థిని కుమారి కె.హారిక తండ్రి శ్రీ కె.మన్మధరావు జె.కె.ఓ.సి.లో స్పెషల్ గ్రేడ్ క్లర్క్‌గా పనిచేస్తున్నారు.

జె.కె.ఓ.సి. ఉద్యోగుల పిల్లలు ప్రతిష్ఠాత్మకమైన వైద్యవిద్యా విభాగంలో ర్యాంకులపంట పండించి ఇతర కార్మికుల పిల్లలకు ఆదర్శప్రాయంగా నిలిచిన సందర్భంగా 11.08.2009న ఏర్పాటు చేసిన అభినందన సభలో జె.కె.ఓ.సి. గని ఏజంట్ శ్రీ పి.బన్నయ్యబాబు, గని మేనేజర్ శ్రీ మహబూబ్ పాషాలు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జె.కె.ఓ.సి. ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీ టి.రామబ్రహ్మం, సంక్షేమ అధికారి (సీనియర్ పర్సనల్ ఆఫీసర్) శ్రీ వై.వి.ఐ.వరప్రసాద్, రక్షణ అధికారి శ్రీ ఠాగూర్, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీ మురళీమోహన్ తదితరులతోపాటు గుర్తింపు యూనియన్ నాయకులు శ్రీ కె.సారయ్య, శ్రీ మిరియాల రంగయ్య, శ్రీ డి.రాజారాం, శ్రీ బద్రీనారాయణ మునిసిపల్ ఛైర్మన్ శ్రీ మొల బాబు, ఐ.ఎన్.టి.యు.సి. నాయకులు శ్రీ రాజమల్లు తదితరులు విజేతలైన విద్యార్థులను ప్రశంసిస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.



కె.హారిక



తేది 19.08.2009న జరిగిన అక్షరాస్యత సెంటర్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న శ్రీ జి.శ్రీధర్‌రెడ్డి ఎ.జి.ఎం. (పర్సనల్), శ్రీ పార్థసారథి డి.జి.ఎం. (పర్సనల్) స్థలం భూపాలపల్లి.

కొత్తగూడెం ఏరియాలో సేవా సమితి సభ్యులు ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులో రూపొందించిన దుస్తుల్ని పరిశీలిస్తున్న జి.ఎం. (పర్సనల్) శ్రీ సి.సింహాచలం



# మణుగూరు ఓ.సి.-2 విస్తరణకు శ్రీరంగాపురం వాసుల అంగీకారం

## మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌పై సంతకాలు పెట్టిన నిర్వాసితులు



ఓ.సి. – 2 విస్తరణ ప్రభావిత గ్రామం అయిన శ్రీరంగాపురం గ్రామ ప్రజలతో పలు దఫాలుగా నిర్వహించిన సమావేశాల ఫలితంగా, వారికి ఆర్ & ఆర్ ఫ్యాకేజి క్రింద ఇవ్వవలసిన పరిహారంపై ఒక అవగాహనకు వచ్చారు.

జాయింట్ కలెక్టర్ శ్రీ ఎం.ఎ.అజీం మరియు పాల్వంచ సబ్ కలెక్టర్ శ్రీ సామిబయి కృషి ఫలితంగా నిర్వాసిత శ్రీరంగాపురం గ్రామ ప్రజలతో ఏర్పడిన ఒప్పందం ప్రకారం, ఇవ్వవల్సిన నష్టపరిహారం విషయంలో ఆ గ్రామ ప్రజలు మెమోరాండంపై సంతకాలు పెట్టారు. అదేవిధంగా నష్టపరిహారం పొందుటకు బ్యాంకు ఖాతాలు తెరవటానికి కూడా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్యాంకు ఖాతాలకొరకు ఫోటోల కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మొత్తం నిర్వాసిత కుటుంబాలు 129 కాగా అందులో మొత్తం 13 మంది సభ్యులు అక్టోబర్ 8న జరిగిన డాక్యుమెంటేషన్ కార్యక్రమంలో పాల్గొని మెమోరాండంపై సంతకాలు పెట్టారు.

పాత టి.టి.సి.లో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రజాపక్షాన వైస్ ప్రెసిడెంట్ శ్రీ అయోధ్యాచారి, పగిడేరు సర్పంచి శ్రీమతి కుంజా కృష్ణకుమారి పర్యవేక్షించారు.

పాల్వంచ సబ్ కలెక్టర్ శ్రీమతి సామిబసు ఈ రోజు జరిగిన కార్యక్రమంలో పాల్గొని డాక్యుమెంటేషన్ మరియు బ్యాంకు ఖాతాల కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు మరియు సంతృప్తి వ్యక్తపరిచారు.

ఈ కార్యక్రమంలో శ్రీ ఎం.ఎస్.వెంకట్రామయ్య, డి.జి.ఎం (పి), శ్రీ ఎం.రామకృష్ణ, డి.జి.ఎం (పి.పి.), శ్రీ సూర్యనారాయణ, పర్సనల్ మేనేజర్, శ్రీ హైదర్ అలీ, డి.వై.పి.ఎం., శ్రీ వెంటేశ్వరరావు, ఎస్.ఇ., శ్రీ చట్టీ, సీనియర్ పర్సనల్ మేనేజర్స్ శ్రీ రమేష్, వెంకటేశ్వర్లు, ఎకౌంట్ ఆఫీసర్ శ్రీ రవీందర్, ఎస్.ఇ. శ్రీ వందాన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఓసీ గని పరిసర గ్రామాల్లో చేపట్టిన కార్యక్రమాలు



గత రెండు నెలల్లో చేపట్టిన ముఖ్య కార్యక్రమాలలో భాగంగా తేది.05.06.2009 రోజున ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినమును పురస్కరించుకుని ఖమ్మం జిల్లా కలెక్టర్ డా॥ వి.ఉషారాణి జె.వి.ఆర్. ఓసి-1 లోని మొక్కలు నాటే కార్యక్రమమును ప్రారంభించిన అనంతరం పర్యావరణం మీద తమ సందేశాన్నిచ్చారు. అలాగే చుట్టుప్రక్కల రేజర్ల, కిష్టారం వంటి గ్రామాలలోని మెయిన్‌రోడ్లు అంతర్గత రోడ్లకు మొరంపోసి రోడ్లను సరిచేయటము అలాగే గవర్నమెంటు స్కూళ్ళలోని పర్యావరణం మీద వ్యాసరచన, వకృత్వపోటీలు నిర్వహించి బహుమతులను అందజేయటం జరిగింది. కిష్టారం లోని అంగనివాడి స్కూల్‌కు కలరింగ్ చేయడం, అలాగే జగన్నాథపురంలోని ప్రాథమిక పాఠశాలలో కలరింగ్‌తోపాటు విద్యుత్ శక్తి సౌకర్యం కల్పించినాము.

పర్యావరణంలోని భాగంగా సత్తుపల్లిలోని ప్రభుత్వ అటవీ అధికారులు మరియు ఖమ్మం అటవీ అధికారులు జె.వి.ఆర్. ఓ.సి.-1 లోని మొక్కలు నాటే కార్యక్రమమును తేది.17.07.2009 నాడు చేపట్టారు. కిష్టారం నుండి సత్తుపల్లికి వేసిన రోడ్డు డైవర్షన్‌లో రోడ్డుకి ఇరువైపుల రెండు వరుసల చొప్పున 3 కి॥మీ॥ వరకు మొక్కలు నాటే కార్యక్రమమును తేది. 10.07.2009 నాడు చేపట్టడం జరిగింది. అలాగే సత్తుపల్లిలో చుట్టుప్రక్కల ఉన్న స్కూల్స్‌లో తేది. 04.07.2009 నాడు పర్యావరణం మీద ర్యాలి సుమారు 1200 మంది విద్యార్థినీ, విద్యార్థులు దీనిలో పాల్గొన్నారు. సత్తుపల్లి చుట్టుప్రక్కల గ్రామాలలోని ఐ.టి.ఐ. చదువుకున్నవారికి అప్రెంటీస్ కంపెనీలో ఇప్పించడం కొరకు ధరఖాస్తులు పంపించడం జరిగినది.

ఈ వర్షాకాలంలో కిష్టారం, రేజర్ల, సత్తుపల్లి టౌన్‌లో 5 కి॥మీ॥ పొడవున మొక్కలు నాటే కార్యక్రమమునకు “టెండరు” పిలువగా ఆయా గ్రామస్తులకు మాత్రమే ఈ టెండరును కేటాయించడము జరిగినది. అలాగే ఈ మూడు గ్రామాలకు గ్రామానికి 500 చొప్పున పండ్ల మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుంది.



# సమీప గ్రామాల ప్రజలకు సింగరేణి చేయూత

## 10 అగర్‌బత్తీ తయారీ యూనిట్లకు బ్యాంకుపాస్ పుస్తకాల పంపిణీ



మణుగూరు ఏరియాలో ఓ.సి. ప్రభావిత గ్రామాలైన మల్లేపల్లి, ఎగ్గేడిగూడెం, పద్మగూడెం, కొమ్ముగూడెం గ్రామాలకు చెందిన ఎనభై మంది మహిళలకు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకొనుటకు మణుగూరు ఏరియా సింగరేణి యాజమాన్యం వారు ఎంతగానో సహకరించారు. ప్రభావిత గ్రామాల మహిళలను చేరదీసి ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయ, హైదరాబాద్ వారిచే అగర్‌బత్తీల తయారీలో ఉచిత శిక్షణ ఇప్పించారు. అంతేకాకుండా, ఎనిమిది మంది మహిళలతో పది గ్రూపులను ఏర్పాటుచేసి, వారు స్వంతంగా అగర్‌బత్తీ తయారీ యూనిట్లను ఏర్పాటు చేసుకొని, ఆర్థిక స్వావలంబన సాధించుటకు ఆంధ్రాబ్యాంకు, మణుగూరు వారి సహకారంతో, ఖాదీ గ్రామోద్యోగ్ వారి సబ్సిడీతో ఒక్కొక్క గ్రూపుకు లక్ష రూపాయల ఋణ సదుపాయం కల్పించబడినది. ఈ నేపథ్యంలో అగర్‌బత్తీ తయారీ గ్రూప్ లీడర్లకు బ్యాంకు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం సి.ఇ.ఆర్. క్లబ్, పి.వి.కాలనీలో ది.16.09.2009న జరిగింది. ఈ కార్యక్రమంలో జి.ఎం. శ్రీ ఆర్.ఎస్.మంత్రి, ఎస్.ఓ. టు జి.ఎం. శ్రీ ఎమ్.ఎస్. వెంకట్రామయ్య, డి.జి.ఎం. (ప), శ్రీ ఎం.రామకృష్ణ, పి.ఎం. శ్రీ హైదర్ అలీ, శ్రీ బి. జయప్రకాష్, ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ శ్రీ కమలాకర్, గుర్తింపు సంఘం నాయకులు శ్రీ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా పెనగడప లో నెలకు రెండుసార్లు ఉచిత సంచార వైద్య శిబిరం



కొత్తగూడెం ఏరియా పరిధిలోగల పెనగడప గ్రామంలో స్థానిక ప్రజలకోసం నెలకు రెండుసార్లు ఉచిత సంచార వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 19వ తేదీన నిర్వహించిన క్యాంపును జి.ఎం. శ్రీ సిహెచ్.విజయారావు ప్రారంభించారు. ఈ శిబిరంలో 170 మంది స్థానికులకు ఉచిత వైద్యం, మందులను పంపిణీ చేయడం జరిగింది. ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు స్థానికులు తమ హర్షం ప్రకటించారు. కార్యక్రమంలో పి.ఓ. (జి.కె.ఓ.సి.పి.) శ్రీ ప్రభాకర్‌రెడ్డి, పర్యావరణాధికారి శ్రీ జ్ఞాన సుందరం, సీనియర్ పీ.ఓ. శ్రీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఒంటిమామిడి, దాంపూర్ గ్రామాలలో ఆటస్థలాల ఏర్పాటు, క్రీడాసామాగ్రి పంపిణీ



మన సంస్థ నిర్వాసితులైన వారికి ఎన్నో సదుపాయాలు కల్పిస్తోంది. ఇళ్ళు కోల్పోయినవారికి ప్రత్యేకంగా వేరేచోట కాలనీల ఏర్పాటు, వారికి కంపెనీ ఆసుపత్రులలో ఉచిత వైద్య సౌకర్యాలు కల్పిస్తోంది. అలాంటి సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ఖైరగూర మరియు డోర్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల వలన నిర్వాసితులైన ఒంటిమామిడి, దాంపూర్ గ్రామాల ప్రజల నిర్వాసిత కేంద్రాల వద్ద ఇటీవల ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ సి.వి.రెడ్డి ఆటస్థలాలను ప్రారంభించారు. షటిల్, వాలీబాల్, క్రికెట్ తదితర ఆటసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఒ. టు జి.ఎం. శ్రీ ఎ.రాజయ్య, పి.ఎం. శ్రీ ఎ.ఆనందరావు, ఇతర అధికారులు, నిర్వాసిత గ్రామప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ఇల్లందులో ఉచిత మెడికల్ క్యాంప్

ఇల్లందు వద్దగల సుదిమళ్ళలో గల ఏ.పి.ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమపాఠశాల, జూనియర్ కళాశాలలో సింగరేణి సేవా సమితి, ఇల్లందువారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ని ఆగస్టు 26న నిర్వహించడం జరిగింది. డి.జి.ఎం. పర్సనల్ శ్రీ చంద్రరావు సారధ్యంలో నిర్వహించిన ఈ క్యాంపులో డా॥ రత్న కుమార్, డా॥ మణి ఉచిత వైద్య సేవలను అందజేశారు. దాదాపు ఆరువందలమంది విద్యార్థినులు వైద్యసేవలు పొందారు. ఈ క్యాంపు నిర్వహణపై ప్రిన్సిపాల్ శ్రీ సదానందం మరియు విద్యార్థులు తమ హర్షం ప్రకటించారు.



# రక్షణతో ఉత్పత్తి తీస్తేనే గర్వకారణం



## చైర్మన్ సందేశం







సింగరేణి వ్యాప్త రక్షణ వారోత్సవ బహుమతి ప్రధానోత్సవం రామగుండం-2 లోని మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో నవంబర్ 6వ తేదీన ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మన చైర్మన్ అండ్ ఎం.డి. శ్రీ ఎస్.నర్సింగ్‌రావు మాట్లాడుతూ రక్షణపై మరింత కృషి చేయాలనీ, రక్షణ లేని ఉత్పత్తి వ్యర్థమనీ పిలుపునిచ్చారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ శ్రీ పురీ ప్రసంగిస్తూ రక్షణపై సింగరేణి తీసుకొంటున్న చర్యలు బాగానే ఉంటున్నా ప్రమాదాలను పూర్తిగా తగ్గించడానికి మరింత కృషి జరగాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ సేఫ్టీ శ్రీ కృష్ణయ్య వార్షిక రక్షణ నివేదన సమర్పించారు. డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ శ్రీ డి.ఎల్.ఆర్.ప్రసాద్, డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ జె.వి.దత్తాత్రేయులు తదితరులు ప్రసంగించారు. సభకు ఆర్.జి.-2 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ జి.రాజేందర్‌రెడ్డి స్వాగతం పలికారు.

## రక్షణ విజేతలు వీరే

### ఎ. గ్రూప్‌లో ఆల్‌రౌండ్ పెర్ఫామెన్స్

| | | |
|---|---|---|
| ఉత్తమ ఓసీ గని | : | పి.కె. ఓసి, మణుగూరు |
| ద్వితీయ ఓసీ గని | : | ఖైరగూడ ఓసీ, బెల్లంపల్లి |
| ఉత్తమ యూజీ గని | : | ఆర్.కె. - 7, శ్రీరాంపూర్ |
| ద్వితీయ యూజీ గని | : | జి.డి.కె. - 7 ఎల్.ఐ.పి. రామగుండం-1 |
| తృతీయ యూజీ గని | : | కె.కె. - 5, మందమర్రి |

| | | |
|---|---|---|
| వర్క్‌షాపుల్లో | : | మణుగూరు ప్రథమ |
| | : | శ్రీరాంపూర్ ద్వితీయ |

| | | |
|---|---|---|
| స్పోర్ట్స్‌లో | : | మణుగూరు ప్రథమ |
| | : | ఎం.ఎం. ఏరియా స్పోర్ట్స్, రామగుండం-2 |

| | | |
|---|---|---|
| సి.ఎస్.పి.లు | : | ఆర్.జి. ఓసీ-3 సి.ఎస్.పి. ఆర్.జి.-2 |
| | : | కె.సి.హెచ్.పి. మణుగూరు |

| | | |
|---|---|---|
| పవర్ హౌజెస్ | : | బి. పవర్‌హౌజ్, కొత్తగూడెం - ప్రథమం |

| | | |
|---|---|---|
| 132 కె.వి. స్టేషన్లు | : | మందమర్రి - ప్రథమం |

| | | |
|---|---|---|
| ఎం.వి.టీసీలు | : | శ్రీరాంపూర్ ప్రథమం |

| | | |
|---|---|---|
| రెస్క్యూ స్టేషన్ | : | రామగుండం - 1 ప్రథమం పొందారు. |

అలానే దీర్ఘ కాలంగా ప్రమాదం ఎరుగక రక్షణతో పనిచేస్తున్న 10 మంది కార్మికులకు బహుమతులు అందించి సన్మానించారు.

# సింగరేణి వ్యాప్తంగా 44వ రక్షణ వారోత్సవాలు

44వ రక్షణ వారోత్సవాలను సింగరేణి వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని గనులు, వర్క్‌షాపులు, స్టోర్స్, సి.హెచ్.పి.లు, వివిధ శాఖలు పాల్గొన్నాయి. రక్షణ చైతన్యాన్ని అందరిలో కలిగించడానికి, ఉత్తమ గనులను, విభాగాలను, కార్మికులను ప్రోత్సహించడానికి ఈ వారోత్సవాలను ప్రతీ ఏటా మనము నిర్వహించు కొంటున్నాము. ఈ సందర్భంగా స్థానిక గనులను రక్షణ చైతన్య నినాదాలతో, అలంకరణలతో ముస్తాబు చేశారు. ప్రతిచోట స్థానిక కళాకారులు రక్షణ చైతన్యంపై పాటలు, నాటికలు, నృత్యాలు ప్రదర్శించారు. రక్షణ తనిఖీ టీంలు అన్ని ఏరియాలలో తిరిగి తనిఖీలు నిర్వహించాయి. త్వరలో జరగనున్న బహుమతి ప్రధానోత్సవ వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేస్తారు.

# దేశ ప్రగతికి మనవంతు బాధ్యతను సమర్ధంగా నిర్వహిద్దాం





నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధిస్తూ, దేశప్రగతికి సింగరేణీయులంతా తమవంతు బాధ్యతను సమర్ధవంతగా నిర్వహించాలని మన ఛైర్మన్ అండ్ ఎం.డి. శ్రీ ఎస్.నర్సింగ్‌రావు ఐ.ఏ.ఎస్. పిలుపునిచ్చారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఆగస్టు 15న జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాలకు చెందిన ఉత్తమ కార్మికుల్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. సి.జి.ఎం. పర్సనల్ శ్రీ ఎం.గంగిరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో మన ఉన్నతాధికారులు శ్రీ జె.వి.దత్తాత్రేయులు డైరెక్టర్ (ఆపరేషన్స్), శ్రీ ఇ.వి.కృష్ణారెడ్డి డైరెక్టర్ (ఫైనాన్స్), శ్రీ డి.ఎల్.ఆర్.ప్రసాద్ డైరెక్టర్ (పి అండ్ పి), శ్రీ ఐ.వి.ఎన్.ప్రసాదరావు డైరెక్టర్ (ఇ అండ్ ఎం), శ్రీ కె.వి.రమణ, ఐ.ఏ.ఎస్. డైరెక్టర్ (పి.ఎ. అండ్ డబ్ల్యు), శ్రీ వాసిరెడ్డి సీతారామయ్య, గుర్తింపు కార్మిక సంఘం ప్రధానకార్యదర్శి, శ్రీ రఘువీరప్రసాద్ కోశాధికారి (సి.ఎం.ఓ.ఎ.ఐ.), తదితరులు పాల్గొన్నారు.









# సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

























సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఏరియాలలో ఎంపిక చేసిన ఉత్తమ కార్మికుల్ని ఘనంగా సన్మానించారు. రామగుండం - 1, 2, 3, భూపాలపల్లి ఏరియాల్లో స్థానిక పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఎంతగానో అలరించాయి.

# వరద బాధితులకు సి

## ❁ రూ. 3.5 కోట్ల విరాళం











## ❁ 4 జిల్లాల్లో సహాయ కార్యక్రమాలు

ప్రకృతి వైపరీత్యాల బాధితులకు సింగరేణి సంస్థ, సింగరేణీయులు ఎప్పుడూ తమ ఆపన్నహస్తా
సేవానిరతిని, వితరణను చాటుకొన్నారు. అన్ని ఏరియాల్లో సింగరేణీయులు, వారి పిల్లలూ త
హైదరాబాద్ కార్యాలయం ద్వారా వివిధ వరద బాధిత ప్రాంతాలకు తరలించి పంపిణీ చేయ
సహాయ కార్యక్రమాలు చేపట్టాము. అలాగే కొన్ని ఏరియాల నుంచి ఉద్యోగులు నేరుగా వ

### సింగరేణీయుల విరాళం రు.3.5 కోట్లు - ముఖ్యమంత్రి సహాయనిధికి అందచేత



పై కార్యక్రమాలకు అదనంగా మన కార్మిక సంఘాలు, అధికారుల సంఘాల పిలుపు మేరకు సింగరేణీయులంతా తమ ఒక్కరోజు మూల వేతనాన్ని విరాళంగా ప్రకటించారు. ఇది మొత్తం రు.3.5 కోట్లు కాగా ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి అక్టోబర్ 16న అందజేయడం జరిగింది. సింగరేణి అందించిన సేవలపై వరద బాధిత ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ హర్షం ప్రకటిస్తూ మన చైర్మన్‌కు లేఖలు పంపించారు.

### ప్రత్యేక సహాయక చర్యలు

- ❁ శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులోకి చేరిన నీటిని బయటకు పంపించడానికి మన కంపెనీ మూడు హై కెపాసిటీ పంపులను పంపించింది.
- ❁ మన సంస్థ పంపించిన మోటారు గ్రేడర్‌తో ఆలంపూర్ పట్టణ ప్రాంతంలో పేరుకున్న బురదను తొలగించడం జరిగింది.





# ంగరేణి ఆపన్న హస్తం

## 27 వైద్య బృందాలతో సేవలు

న్ని అందిస్తూనే ఉన్నారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదల సందర్భంగా మరోసారి తమ
తమకు తోచిన సహాయాన్ని అందించారు. విరాళాలు, దుస్తులు, బియ్యం సేకరించారు. వీటిని
డం జరిగింది. మన వైద్య బృందాలతో వందలాది గ్రామాల్లో వైద్య సేవలు, రెస్క్యూ బృందాలతో
రద ప్రాంతాలకు వెళ్ళి బాధితులకు వస్తువులను పంపిణీ చేశారు.

### మనం చేసిన కార్యక్రమాల వివరాలు

- 27 వైద్య బృందాలతో నాలుగు జిల్లాలలోని వివిధ గ్రామాలలో 10 రోజులపాటు వైద్య శిబిరాలు నిర్వహించి, 22,957 మందికి వైద్య సేవలు అందించాము. రూ. 26.7 లక్షల విలువైన మందులను పంపిణీ చేశాము.
- పై వైద్య బృందాల్లో 33 మంది డాక్టర్లు, 80 మంది వైద్య సిబ్బంది పని చేశారు.
- 110 మంది సింగరేణి రెస్క్యూ సిబ్బందితో మిర్యాలగూడ పరిధిలో మిట్టపల్లి గ్రామం నుంచి 35 కుటుంబాలను, వాడపల్లి గ్రామం నుంచి 15 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది.
- ఈ సందర్భంగా వివిధ ఏరియాలనుంచి దుస్తులు, బియ్యం తదితర సామాగ్రితో వచ్చిన 18 లారీలను నల్లగొండ, మహబూబ్‌నగర్, కర్నూల్ కృష్ణా జిల్లాల్లో 48 గ్రామాలకు తరలించి, వీటిని బాధితులకు పంపిణీ చేయడం జరిగింది.
- హైదరాబాద్ కార్యాలయం అధికారులు, సిబ్బంది ఇచ్చిన రూ. 1.25 లక్షల విరాళంతో దుప్పట్లు, టవల్స్, పంచెలు, టీ షర్టులు కొనుగోలు చేసి, 150 ఫ్యామిలీ ప్యాక్‌లను కుదుకునూరు గ్రామంలో పంచిపెట్టారు.
- మహబూబ్‌నగర్ జిల్లా మన్నెంపాడులో 300 సెట్ల వంటగిన్నెల ప్యాక్‌లను పంపిణీ చేయడం జరిగింది.
- కార్పోరేట్, మందమర్రి ఏరియాల ఉద్యోగులు నేరుగా వెళ్ళి కర్నూలు, కృష్ణా జిల్లాలలో బాధితులకు సహాయం అందించడం జరిగింది.





## దుస్తులు, వంటసామాగ్రి పంపిణీ









# కార్మికుల సౌకర్యార్థం తేలిక బరువుగల ఆధునిక క్యాప్ ల్యాంపుల కొనుగోలు

## ప్రథమంగా జి.డి.కె. -11 ఇంక్లైన్‌లో వినియోగం

కార్మికుల సౌకర్యార్థం తేలిక బరువుగల ఆధునిక ఎల్.ఇ.డి. క్యాప్ ల్యాంపులను సింగరేణి సంస్థ ప్రవేశ పెడుతోంది. కంపెనీలో ప్రప్రథమంగా వీటిని రామగుండం-1 ఏరియాలో గల జి.డి.కె.-11 గనిలో పంపిణీ చేశారు. ఇప్పటి వరకూ వాడుతున్న క్యాప్ ల్యాంపులసెట్ బరువు 2.25 కేజీలు కాగా కొత్త రకం సెట్ బరువు అర కేజీ మాత్రమే.



కొత్త తరహా ఎల్.ఇ.డి. క్యాప్ ల్యాంపుల పంపిణీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డైరెక్టర్ మైన్స్ సేఫ్టి శ్రీ రంగనాథీశ్వర్ మాట్లాడుతూ క్యాప్ ల్యాంపుల చరిత్రలో ఇదొక గొప్ప ఆవిష్కరణ అని ప్రశంసించారు. సి.జి.ఎం. శ్రీ ఎ.మనోహర్‌రావు మాట్లాడుతూ కార్మికుల సౌకర్యం కోసం కంపెనీ ఎంత ఖర్చు కైనా వెనుకాడకుండా ఇటువంటి ఆధునిక పరికరాలను కొనుగోలు చేస్తోందని వివరించారు. కార్యక్రమంలో ఇంకా ఎస్.ఓ. శ్రీ మల్లికార్జునరావు, ఏ.జి.ఎం. ఇ అండ్ ఎం శ్రీ పూర్ణానందం, డి.జి.ఎం. పర్సనల్ శ్రీ కె.ఎస్.వి. రంగ ప్రసాదరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఇక్బాల్ అహ్మద్, గని ఏజెంట్ శ్రీ రామ్మోహనరావు, మేనేజర్ శ్రీ వెంకటేశ్వర్లు, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు శ్రీ ఎం.దయాకర్‌రెడ్డి, శ్రీ వేల్పుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొత్త తరహా తేలిక పాటి ఎల్.ఇ.డి. ల్యాంపులు ఇవ్వడంపై కార్మికులు తమ సంతోషం ప్రకటించారు.

# మందమర్రిలో దసరా ఉత్సవాలు - బతుకమ్మ పండుగ





మందమర్రి ఏరియాలోని సింగరేణి స్కూల్ గ్రౌండ్‌లో దసరా ఉత్సవాలను మందమర్రి సింగరేణి యాజమాన్యం అత్యంత వైభవంగా నిర్వహించారు. దసరా వేడుకల్లో పాల్గొనేందుకు వేలాది కార్మిక కుటుంబాలతో సంబరాలు చేసుకున్నారు. సింగరేణి యాజమాన్యం గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ దసరా వేడుకలను నిర్వహిస్తోంది. రాత్రి ఏడు గంటల ప్రాంతంలో దసరా వేడుకలను చెన్నూరు ఎం.ఎల్.ఏ. శ్రీ ఓదేలు, ఏరియా జి.ఎం. శ్రీ అంథోనిరాజా మరియు ఏ.జి.ఎం. శ్రీ ఎ.పోతరాజుగారు, అధికారులు మరియు యూనియన్ నాయకులు, కార్మికుల కుటుంబాలు వేడుకల్లో పాల్గొన్నారు. ఘనంగా గంటసేపు బాణాసంచా పేళ్ళులతో రావణాసురుని వధ. సింగరేణి కమ్యూనికేషన్ సెల్ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మరియు హైదరాబాదులో ఇ.టి.వి.'2'లో ప్రదర్శనలు చేస్తున్న కళాకారులచే డ్యాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు.





# కొత్తగూడెం ఏరియా కాలనీ ప్రాంతాల్లో మొక్కల పంపిణీ

ది.29.09.2009న గౌతంపూర్ మరియు రుద్రంపూర్ కాలనీలలో సుమారు 1500 పండ్ల మొక్కలు రామవరం, 3 ఇంక్లైన్ ఏరియాలో 1000 మొక్కలు ఉచితంగా కాలనీవాసులకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ చేతులమీదుగా పంపిణి చేయడం జరిగింది.



ఈ పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ సిహెచ్.విజయరావు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య సదుపాయాల కల్పన మరియు ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ విషయంలో సింగరేణి కంపెనీ ఎంతో కృషి చేస్తుందన్నారు.

మంచి ఆరోగ్యంతో ఉండాలంటే మన చుట్టువున్న పరిసరాలు పరిశుభ్రముగా ఉండాలని మరియు వాతావరణం కాలుష్యం తగ్గించేందుకు కొత్తగూడెం ఏరియాలో 5 లక్షల మొక్కలను నాటడం జరిగినదని అలాగే ఈ పండ్ల మొక్కలను అందరి ఇండ్లలో పెంచాలని తద్వారా వచ్చే పండ్లతో మంచి ఆరోగ్యం పొందాలని కోరారు.

ఈ కార్యక్రమములో ఏ.జి.ఎం. (పర్సనల్) సి.సింహాచలం, డి.జి.ఎం. (పర్సనల్) హరగోపాల్, వి.టి.సి. మేనేజర్ నాగయ్య, ఎన్విరాన్‌మెంట్ అధికారి జ్ఞాన సుందరం, వెల్ఫేర్ ఆఫీసర్ తిరుపతి, ఎస్.ఇ.డబ్ల్యు.ఎ. సభ్యులు, సరోజిని, షమీకు మరియు అధికసంఖ్యలో గృహిణులు పాల్గొనడం జరిగింది.

# మణుగూరు హైస్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

కంప్యూటర్ విద్య దైనందిన జీవితంలో ఒక భాగం అని విద్యార్థి దశనుండే కంప్యూటర్ విద్యపై పట్టు సాధించాలని మణుగూరు జనరల్ మేనేజర్ శ్రీ ఆర్.ఎస్.మంత్రి అన్నారు. స్థానిక సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రైవేటు యాజమాన్యాలకు ధీటుగా సింగరేణి పాఠశాలలో ఉత్తమ విద్యను అందించుటకు సింగరేణి కృషి చేస్తుందని" అన్నారు. ఇందులో భాగంగానే ఈ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభిస్తున్నామని అన్నారు.

పర్సనల్ మేనేజర్ శ్రీ హైదర్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డి.జి.ఎం. (పర్సనల్) శ్రీ ఎం.రామకృష్ణ మాట్లాడుతూ ఎన్.ఐ.ఐ.టి. సంస్థ సహకారంతో సుమారు ఇరవై లక్షల రూపాయలు వెచ్చించి మణుగూరు, ఇల్లందు, శ్రీరాంపూర్ ఏరియాలలో సింగరేణి విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించుటకు పూర్తిస్థాయి ఏర్పాటు చేసామని అన్నారు.

ఈ కంప్యూటర్ ల్యాబ్‌లో ఇరవై అయిదు కంప్యూటర్లు అందుబాటులో ఉంచారు.



ఎన్.ఐ.ఐ.టి. సంస్థ నుండి వచ్చిన ఇద్దరు ఉపాధ్యాయులు విద్యార్థులకు 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు ఈ విద్యను బోధిస్తారు. ఇదే కార్యక్రమంలో సింగరేణి పాఠశాలలకు చెందిన ఎన్.సి.సి. విద్యార్థులు ఖాజీపేట మరియు మామినూర్‌లో ఏర్పాటుచేసిన క్యాంప్‌లో పాల్గొని డ్రిల్ టెస్ట్‌లో పాల్గొని రెండు గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికేట్స్ పొందినవారికి జి.ఎం. బహూకరించారు.

ఈ కార్యక్రమంలో ఇంకను సింగరేణి పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీ రఘునందన్, ఎన్.ఐ.ఐ.టి. సంస్థ కన్సల్‌టెంట్ శ్రీ రాజేష్, టీచింగ్ ఫ్యాకల్టి వరలక్ష్మి, నాగమాధవి, ఉపాధ్యాయులు వై.నాగేశ్వరరావు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందు సింగరేణి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను సి.జి.ఎం. శ్రీ సురేష్ ప్రారంభించారు.



శ్రీరాంపూర్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన సి.జి.ఎం. శ్రీ శేషకుమార్ రెడ్డి.

# రామగుండం -3 ఏరియానుంచి ఐ.ఐ.టి. సీట్లు సాధించిన 6గురు ఉద్యోగుల పిల్లలు





మన సింగరేణి ఉద్యోగులు ఉత్పత్తి ఉత్పాదకతల్లో ఘనత సాధిస్తుంటే వారి బిడ్డలు చదువుల్లో రాణిస్తూ ఉన్నతస్థాయికి ఎదుగుతున్నారు. రామగుండం-3 ఏరియాకు చెందిన 6గురు సింగరేణీయుల పిల్లలు ఈవిధంగా ఒకేసారి ఐ.ఐ.టి. ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకులు సాధించి, దేశవ్యాప్తంగా పేరొందిన ఐ.ఐ.టి. సంస్థల్లో సీట్లు పొందగలిగారు. వీరిలో ఎ.అవధూత చైతన్య, (తండ్రి ఎ. అశోక్‌కుమార్, క్లర్క్), పి.సంపత్‌కుమార్ రెడ్డి (తండ్రి పి.కొండలరెడ్డి, ఎలక్ట్రీషియన్), పి.శ్రవణ్ కుమార్ (తండ్రి పి.సమ్మయ్య, పిట్టర్), వై.దిలీప్ (తండ్రి వై.శంకరయ్య, పంప్ ఆపరేటర్), ఎస్.అజయ్ (తండ్రి ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్.ఓ.ఎమ్.), టి.సుదీప్ (తండ్రి టి.శ్రీనివాసరావు, పి.ఓ.ఎ.) ఉన్నారు. జి.ఎం. ఆర్.జి.-3 శ్రీ సి.హెచ్. నర్సింహారావు వీరందరినీ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. వీరినుంచి ఇతరులూ స్ఫూర్తిపొందాలని సూచించారు. అలాగే రామగుండం-2 ఏరియాకు చెందిన ఆర్.రఘువరన్ (తండ్రి రుద్రారపు రామస్వామి, క్లర్క్) ఐ.ఐ.టి. పరీక్షలో 252వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా ఆర్.రఘువరన్‌ను, అతని తండ్రిని ఏరియా జి.ఎం. శ్రీ జి.రాజేందర్‌రెడ్డి ప్రత్యేకించి అభినందించారు.





శ్రీరాంపూర్ ఏరియాలో మహా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పాటలపోటీలలో విజేతలైనవారికి సి.జి.ఎం. శ్రీ శేషకుమార్ రెడ్డి, సేవా అధ్యక్షురాలు శ్రీమతి జయా శేషు కుమార్ రెడ్డి బహుమతులు అందజేశారు.

కొత్తగూడెం ఏరియాలో నవంబర్ 29 తేదీన నిర్వహించిన ఫ్యామిలీ డే లో వందలాది మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. జి.ఎం. శ్రీ సి.హెచ్.విజయారావు, సేవా అధ్యక్షురాలు సోనియా విజయారావులు కూడా కార్మికులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది

మనిషి జీవించినంత కాలము ఆరోగ్యమును కాపాడుకోవలెను. ఆరోగ్యవంతుడయిన మనిషి ఏ పనినైనా సాధించగలడు, మంచిగా ఆలోచించగలడు. ఇప్పుడు అన్నిచోట్ల ఆరోగ్యము గురించి ఎక్కువగా చర్చలు జరుగుతున్నాయి. ఏ ఇద్దరు కలిసిన లేదా డాక్టరు దగ్గరికి వెళ్ళిన సాధ్యమయినంతవరకు జబ్బులు రాకుండా ఆరోగ్యంగా ఎలా ఉండాలి అని అడుగుతున్నారు.

అసలు ఎందుకని ఈ మధ్యకాలములో ఈ ఆలోచన వచ్చినది. మీకందరకు తెలుసు ఇప్పుడు సగటు సింగరేణీయుల వయస్సు 45 సంవత్సరములు దాటింది. అలాగే మన పిల్లలు కూడా చదువురీత్యా, ఉద్యోగరీత్యా మననుంచి దూరముగా అవసరమయితే దేశాన్ని వదలి వెళుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో మనలను చూసేవారు, మనకు జబ్బుచేసినప్పుడు మనతో సమయము గడిపేవారు ఎవరులేరు. అందుకని తప్పనిసరిగా మనము జీవించి ఉన్నంతకాలము మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. అనారోగ్యాలు ఎలా వస్తున్నాయి అని ఆలోచించితే మనకు కనిపించే కారణాలు స్థూలముగా

**1. గ్లోబలైజేషన్ :** వలన ప్రపంచమంతా ఒకటి అయిపోయినది. ఏమూల ఏ జబ్బు ఉన్నా మనకు రావటానికి ఎక్కువ సమయము పట్టటం లేదు. మొన్నటి చికెన్‌గునియా, ఏవియన్ ఇనఫ్లూయింజా, నేటి స్వైన్ ఫ్లూ వరకు.

**ఎ) అలవాట్లు :** మన ఆహారపు అలవాట్లు చాలావరకు మారిపోయాయి. దాహము వేస్తే నీరు త్రాగడము మర్చిపోయి, కూల్‌డ్రింక్స్ త్రాగుతున్నాము. ఆహారములో కొవ్వు పదార్థముల వాడకము ఎక్కువ అయినది. సిగరెట్ త్రాగడము, మందు కొట్టడము ఫ్యాషన్ అయినది.

**బి) ఇంట్లో వాతావరణము :** ప్రతి చిన్న విషయానికి అతిగా స్పందించడము, పిల్లల చదువులు, విశ్రాంతిలేకపోవడము. మనము విశ్రాంతి అంటే ఇంటికి వెళ్ళిపోయి టి.వి. చూడటము, కంప్యూటర్ ఆపరేట్ చేయడము అయినది. సెలవురోజు విశ్రాంతి తీసుకోకుండా ఉండటము, ఒక్కరోజు సెలవు దొరికితే, వీలైతే ఎటో టూర్లు కొట్టి తిరిగివచ్చి డైరెక్ట్‌గా డ్యూటీ సమయమునకు వచ్చేవారు చాలామంది ఉన్నారు.

**సి) ఆఫీసు-గని వాతావరణము :** చిన్నవారైనా, పెద్దవారైన ఎవరు చెప్పిన వినటము, అర్థము చేసుకోవటము తగ్గినది. ప్రతిదానికి ఆర్గ్యుమెంట్ చేయటము, ఆవేశపడటము, అతిగా స్పందించటము జరుగుతుంది.

డి) ప్రతికూల పరిస్థితులు వచ్చినప్పుడు తట్టుకోలేకపోవడము మొదలగునవి.

**ఈ పరిస్థితులవలన మనకు సంక్రమించు వ్యాధులు :**

1. రక్తపోటు
2. మధుమేహవ్యాధి
3. నిద్రలేకపోవడము
4. కడుపులో మంట
5. గుండెపోటు మొదలగునవి

**ఈ వ్యాధులు రాకుండా లేదా వచ్చిన తరువాత మనమేమి చేయాలి :**

ప్రతి వ్యక్తి 35 సంవత్సరములు దాటిన తరువాత సరియైన ప్రణాళికతో జీవనము కొనసాగిస్తే ఈ వ్యాధులు దరిచేరకుండా లేదా వచ్చినా సరే ఆరోగ్యవంతమైన జీవనమును కొనసాగించగలిగే అవకాశం ఉంది.

**1. మన ఆలోచన విధానమును మార్చుకోవాలి :** ప్రతిదానికి ఆవేశపడటము మానుకోవాలి. చిన్నవారైన లేదా పెద్దవారైన చెప్పిన విషయమును ఒకటికి రెండుసార్లు ఆలోచించటము వలన మనగుండె మరియు మెదడును ఆరోగ్యముగా ఉంచవచ్చు.

**2. ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి :** వారములోని ఏడురోజులలో కూరగాయలు, మాంసకృత్తులను విభజించుకోవాలి. వివరంగా చెప్పాలంటే రెండురోజులు ఆకుకూరలు, రెండురోజులు పీచు ఉన్న ఆహారపదార్థములు, ఒకరోజు గ్రుడ్డు, ఒకరోజు చికెన్ స్కిన్‌లెస్ 250 గ్రాములు లేదా మాంసము 100 గ్రాములు తీసుకోవాలి. సాధ్యమయినంతవరకు వేపుళ్ళకు దూరంగా ఉండాలి.

3. ధూమపానము మరియు మద్యపానము పూర్తిగా మానివేయాలి. కూల్‌డ్రింక్స్ మానివేయాలి. నీరుతప్ప ఇంకోటి తీసుకోరాదు. అవసరమయితే పళ్ళరసాలు తీసుకోవాలి.

4. ఏ సీజనులో దొరికే పళ్ళు ఆ సీజనులో రోజుకు ఒకటిచొప్పున తీసుకోవాలి.

5. రోజుకు మనిషి 6 గంటలు నిద్రపోవాలి. నిద్రలో మన శరీరభాగాలన్నీ విశ్రాంతి తీసుకుని మరుసటి రోజుకు ఉత్సాహంగా ఉంటాయి.

6. ఎత్తుకు సరిపడా బరువు ఉండాలి. మన ఎత్తును సెంటిమీటర్లలో కొలుచుకుని దానికి 100 మైనస్ చేస్తే మనము ఉండవలసిన బరువు వస్తుంది.

7. ప్రతిరోజు 30 నుంచి 45 నిమిషముల వరకు పొద్దున్నగాని, సాయంకాలంగాని మన వీలును చూసుకుని వేగంగా నడవటము చేయాలి. దీనివలన మనసు ప్రశాంతముగా ఉండటమే కాకుండా శరీరభాగాలు ఉత్తేజితమవుతాయి.

8. యోగా! మెడిటేషన్ పాటించాలి.

ఆరోగ్యము అనేది వస్తువుకాదు, డాక్టరు దగ్గరనుంచి లేదా షాపునుంచి కొనుక్కోవడానికి మనము పాటించే ఆరోగ్యనియమాల వలన మనము ఆరోగ్యముగా ఉంటాము.

మన సింగరేణీయులందరు సరియైన ఆహారనియమాలు పాటించి మన ఆరోగ్యమును తద్వారా కంపెనీ ఆరోగ్యమును కాపాడుతారని ఆశిద్దాం.

**డా॥ పి. రమేష్‌బాబు,** ఎం.బి.బి.ఎస్., ఎ.ఎఫ్.ఐ.హెచ్.
మెడికల్ సూపరింటెండెంట్, ఏరియా హాస్పిటల్, మణుగూరు.

### సెల్‌తో మెదడుకు చేటు

సెల్‌ఫోన్, కార్డ్‌లెస్ ఫోన్లను తరచుగా ఉపయోగించటం మెదడుకు హాని చేస్తుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. వీటి వినియోగంలో పిల్లలు, కౌమార వయసువారు జాగ్రత్తగా ఉండాలనీ పరిశోధకులు సూచిస్తున్నారు. సెల్‌ఫోన్ల వినియోగం, ఆరోగ్యంపై ప్రభావం అనే అంశంపై పిల్లలు, పెద్దలపై స్వీడన్‌లోని ఓరెబ్రో విశ్వవిద్యాలయం అధ్యయనం నిర్వహించింది. వైర్‌లెస్ ఫోన్లనుంచి వెలువడే రేడియేషన్ ప్రభావం పెద్దవారిలో కన్నా, పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తోంది అని వైద్య పరిశోధకుడు ఫ్రెడ్రిక్ సోదర్‌క్విస్ట్ తెలిపారు. పరిశోధనలో భాగంగా మెదడును బయటి ఒత్తిళ్ళనుంచి కాపాడే అందులోని ద్రవంలో ఉండే ప్రోటీన్‌పై ఎక్కువగా దృష్టి పెట్టారు. వైర్‌లెస్ ఫోన్లను వాడటానికి రక్తంలో ఆ ప్రోటీన్ స్థాయి పెరగటానికి సంబంధం ఉన్నట్లు గుర్తించారు. ఇది ప్రమాదానికి దారి తీయకపోయినా వైర్‌లెస్ ఫోన్ల నుంచి వెలువడే సూక్ష్మ తరంగాలు మెదడుపై ప్రభావం చూపుతాయని సూచిస్తుందని సోదర్‌క్విస్ట్ అన్నారు. ఇది మన ఆరోగ్యంపై ఇతరత్ర దుష్ప్రభావం చూపొచ్చని అన్నారు. వైర్‌లెస్ ఫోన్ల వినియోగానికీ తలనొప్పి, ఉబ్బసం సమస్యలు, ఏకాగ్రత లోపించటం వంటి వాటికీ సంబంధం ఉంటున్నట్లు తేలింది. అయితే దీనికి ఇతర అంశాలు కారణమవుతున్నాయో లేదోనని తెలుసుకోవటానికి మరింత అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది అని ఆయన అన్నారు.

## బాలల దినోత్సవం సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా ప్రతిభా పాటవ పోటీలు

నవంబర్ 14న చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని 'బాలల దినోత్సవాన్ని' సింగరేణి వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.

ప్రతీ ఏడాది లాగా ఈసారి కూడా ఏరియా కమ్యూనికేషన్ సెల్స్ ఆధ్వర్యంలో క్విజ్, విచిత్ర వేషధారణ పోటీలను నిర్వహించారు. బాలల దినోత్సవం నాడు ఏరియా ఉన్నతాధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సింగరేణి పాఠశాలలతో పాటు ఏరియా పరిధిలోని ఇతర ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు కూడా పోటీలో పాల్గొనే అవకాశం కల్పించారు. పిల్లలు అత్యంత ఉత్సాహ పూరితంగా పాల్గొని తమ ప్రతిభా పాటవాలను చాటారు.









## మందమర్రిలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఉద్యోగాల కోసం శిక్షణ

తేది. 01.07.2009 నుండి 25.07.2009 మందమర్రి ఏరియా సింగరేణి సేవా సమితి ద్వారా పోలీసు శిక్షణలో 135 మంది పాల్గొన్నారు. అందులో 109 మంది ఫిజికల్ టెస్టు పాసయ్యారు. వీరు వ్రాత పరీక్షకు కూడా ఎంపికయ్యారు. వీరికి మందమరి ఏరియా జి.ఎం. శ్రీ ఆంథోనిరాజా మరియు డిప్యూటీ జి.ఎం. (పర్సనల్) శ్రీ ఎ.పోతరాజు గారి ఆధ్వర్యంలో శిక్షణ శిబిరము నిర్వహించారు. మరియు సి.ఎస్.ఎఫ్. జవాన్లు, సపోర్టు సూపర్‌వైజర్ల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. వీరు ఫిజికల్ టెస్టు, వ్రాతపరీక్షకు ఎంపికై హైదరాబాద్‌లో శిక్షణ పొందుతున్నారు.





## భూపాలపల్లిలో మహిళా అక్షరాస్యత

భూపాలపల్లి ఏరియా సింగరేణి సేవా మరియు సేవాసమితి ఆధ్వర్యంలో నిరక్షరాస్యులైన సింగరేణి ఉద్యోగుల భార్యలను అక్షరాస్యులుగా తయారుచేసే ప్రక్రియలో భాగంగా ఆగస్టు నెలలో స్థానిక సుభాష్‌నగర్ కాలనీ లక్ష్మీనగర్ కాలనీ-3, సుభాష్‌నగర్ కాలనీల్లో గల సుమారు 240 మంది మహిళలకు (సెంటర్‌కు 20 మంది చొప్పున) అక్షరాస్యత కార్యక్రమాన్ని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.కిషన్‌రావు మరియు సేవా అధ్యక్షురాలు శ్రీమతి బి.అనసూయ కిషన్‌రావు చేతులమీదుగా ప్రారంభించడం జరిగినది.

ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ గారు మాట్లాడుతూ చదువుకొనుటకు వయస్సుతో నిమిత్తం లేదని, ఇంటిలోని గృహిణి విద్యావంతురాలైతే ఆ ఇల్లు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అంతేకాకుండా చదువుకోవడం వల్ల ఆత్మస్థైర్యం, స్థానిక విషయాలపై మరియు కంపెనీలో జరిగే విషయాలపై అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో శ్రీ జి.శ్రీధర్‌రెడ్డి, ఎ.జి.ఎం. (పర్సనల్) పాల్గొన్నారు. ఇంక ఈ కార్యక్రమంలో డిప్యూటీ పి.ఎం. శ్రీ పార్థసారథి, సేవా సభ్యులు, సేవా కో-ఆర్డినేటర్ శ్రీ బర్ల నారాయణ పాల్గొన్నారు.

# సింగరేణి సమీప గ్రామాలకు కంపెనీ సేవలు ప్రశంసనీయం

## ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు



సింగరేణి ప్రభావిత గ్రామాలలోని ప్రజలకు మాజీ ఉద్యోగులతో సమానంగా జీపుల కాంట్రాక్టులకు వీలు కల్పించటం చాలా మంచి విషయం. దీనిద్వారా ఎంతోమంది నిరుద్యోగులకు వ్యాపార/ఉద్యోగ రీత్యా జీవనభృతి లభించుతుంది.

ప్రభావిత గ్రామాలలోని నిరుపేద ప్రజలకు మొబైల్ మరియు మెగా వైద్యశిబిరాల ద్వారా వైద్యం అందజేస్తున్నారు. ఇది ఎంతో ప్రశంసనీయమైన కార్యక్రమం. అయితే వీటికి తోడుగా ఈ ప్రభావిత గ్రామాలలో ప్రతి గ్రామంలో కనీసం పది నిరుపేద కుటుంబాలకు కంపెనీ డిస్పెన్సరీల ద్వారా అవసరాన్నిబట్టి వైద్యసేవలను అందచేస్తే మరెంతో బాగుంటుందని మా అభిప్రాయం.

ప్రభావిత గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చుటకు సింగరేణి యాజమాన్యం 2009వ సం॥లో దాదాపు 40 బోర్లు వేయించి తాగునీటి ఎద్దడిని తగ్గించే ఏర్పాట్లు చేసారు. అయితే బోరులకు కూడా నీరు అందని గ్రామాలకు ఉదా: నాగేపల్లి, లద్నాపూర్, పన్నూర్ మొదలైన గ్రామాలకు లోతైన బోర్లువేసి ఓవర్‌హెడ్ టాంకులు నిర్మించి శాశ్వత ఏర్పాట్లు చేసినట్లయితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నాము.

ఇవన్నీ కాక నిరుద్యోగులైన యువకులకు ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో శిక్షణలను ఇస్తూ ఎంతో ప్రోత్సహిస్తున్నారు. వీటితోపాటుగా ఖర్చుతో కూడిన వోల్వో ఆపరేషన్ శిక్షణలాంటి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ నిరుద్యోగ యువకుల్లో కొత్త ఆశలు నింపి వారికి చేయూత అందిస్తున్నారు. ఇది చాలా హర్షించదగిన విషయం.

పైన తెలిపిన సంక్షేమ కార్యక్రమాలేకాక పునరావాస గ్రామాలలో రోడ్లు వేయడం, బోర్లు తవ్వడం, విద్యుదీకరణ ఏర్పాట్లను చేయటం ద్వారా అన్నివిధాలా సింగరేణి యాజమాన్యం ప్రభావిత గ్రామాలపట్ల, వాటి సంక్షేమం పట్ల తనవంతు కృషి చేస్తున్నందుకు మేమంతా అభినందిస్తున్నాము.

ఇట్టి కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో చేపట్టి ప్రభావిత గ్రామప్రజలకు ఎప్పుడు అండగా నిలవాలని కోరుకుంటున్నాము.

**- బి.వి.స్వామిగౌడ్, సర్పంచ్, లద్నాపూర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, ముత్తారం (మండలం), కరీంనగర్ జిల్లా.**



మాజీ కంపెనీ ఉద్యోగులతో సమానంగా ప్రాభావిత గ్రామాల ప్రజలకు కూడా జీపుల కాంట్రాక్టుల విషయంలో ప్రాధాన్యత కల్పించటం హర్షించదగిన విషయం. ఇట్టి కాంట్రాక్టులను ప్రాభావిత గ్రామాల ప్రజలకు ఇవ్వడం 2008వ సంవత్సరంలో ప్రప్రథమంగా రామగుండం-3 ఏరియాలో ప్రారంభించబడి ఇప్పుడు అన్ని ఏరియాలకూ విస్తరించి ప్రభావిత గ్రామాల నిరుద్యోగులకు మంచి ఉపాధి అవకాశంగా కల్పించబడింది. ఇట్టి విషయమై ప్రభావిత గ్రామాల ప్రజలందరూ కంపెనీ ప్రవేశపెట్టిన ఇట్టి వినూత్న కార్యక్రమానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

ఎస్.ఎస్.సి.లో 500కు పైబడి మార్కులు సాధించిన ప్రభావిత గ్రామ ప్రభుత్వ/జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉన్నత విద్యకై ఒక్కొక్కరికీ పదివేల రూపాయల స్కాలర్‌షిప్‌లను మంజూరు చేసి ఆర్థికసాయం అందించినందుకు లబ్ధిపొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కంపెనీకి కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు. ఇట్టి సహాయాన్ని మా కన్నాల హైస్కూల్‌లో చదివిన ఆరుగురు విద్యార్థులు పొందారు.

మెడికల్/హెల్త్ కాంపుల ద్వారా సమీప గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నందుకు ప్రజలందరూ కంపెనీ సేవలను కొనియాడుచున్నారు.

బోరుబావులను తవ్వించి, చేతి పంపులను ఏర్పాటుచేసి సమీప గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి కంపెనీ చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయమైనది.

నిరుద్యోగయువతకు ఉపాధి శిక్షణా కార్యక్రమంలో భాగంగా పోలీసు/ఆర్మీ రిక్రూట్‌మెంట్ కొరకు వోల్వో ఆపరేషన్ శిక్షణలాంటి కార్యక్రమాలు చేపట్టటం ద్వారా నిరుద్యోగ యువకులకు ఉద్యోగ/ఉపాధి అవకాశాలు కల్పించడం చాలా హర్షించదగిన విషయం.

అంతేకాక ప్రాభావిత గ్రామాలలోని చదువుకున్న నిరుద్యోగులకు కంపెనీ ఉద్యోగుల మరియు మాజీ ఉద్యోగుల పిల్లలతో సమానంగా డి.ఎస్.సి. కోచింగ్‌కై ప్రతి అభ్యర్థికి ఆరువేల రూపాయల ఫీజు కట్టి కంపెనీ ఇస్తున్న ప్రోత్సాహం మరువలేనిది అని ప్రజలందరూ ఆనందిస్తున్నారు.

ఇదేవిధంగా భవష్యత్తులో కూడా ముందు ముందు ఎన్నో సామాజిక ప్రయోజిత కార్యక్రమాలను చేపట్టి మాకు, మా చుట్టుప్రక్కల ప్రభావిత గ్రామ ప్రజలందరికీ సింగరేణి ఎల్లప్పుడు అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

**- జనగామ నర్సింగరావు, మాజీ ఎం.పి.టి.సి., రచ్చపల్లి గ్రామము, మంథని మండలము, కరీంనగర్ జిల్లా.**



సింగరేణి ప్రభావిత గ్రామ ప్రజలకు నిరుద్యోగ యువకులకు వోల్వో ట్రైనింగ్ మరియు మైన్‌లలో కూడా లోకల్ ప్రభావిత గ్రామ యువకులను తీసుకోవడం కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మెడికల్ హెల్త్ క్యాంప్‌ల ద్వారా సమీప గ్రామ ప్రజలకు మెడిసన్స్, మంచి డాక్టర్లతో వివిధ రోగాలకు చెకప్ చేసి ఎంతో సేవలను అందించుచున్నారు. వారి సేవలను కొనియాడుచున్నాము.

చుట్టప్రక్కల గ్రామాలలో చెరువులు పూడికతీత, బోరు బావులు, చేతిపంపులను నిర్మించి గ్రామాలలో దాహార్తిని తీరుస్తున్న కంపెనీ చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయము.

సింగరేణి చుట్టుప్రక్కల గ్రామ యువకులకు ఆర్మీ మరియు పోలీస్ శిక్షణ మరియు సింగరేణిలో ఉపాధి కల్పించుటకు కంపెనీ చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయం.

**- వి.రామచంద్రరావు, లాద్నపూర్ విలేజ్, మంతారం మండలం.**

## కోలిండియా షేర్లలో 5 శాతం కార్మికులకు, నిర్వాసితులకు రిజర్వు చేయాలని ప్రతిపాదన

రానున్న 4 నెలలకాలంలో పెట్టుబడుల ఉపసంహరణలో భాగంగా కోలిండియా సంస్థ ఐ.పి.ఓ. (ఇన్‌షియల్ పబ్లిక్ ఆఫరింగ్)కు వెళ్లనుంది. ఈ క్రమంలో కనీసం 10 నుంచి 15 శాతం షేర్లను పబ్లిక్ కోసం ఇష్యూ చేయనున్నారని తెలుస్తోంది. అయితే వీటిలో 5 శాతం షేర్లను ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులు, రిటైర్డు కార్మికులు, భూ నిర్వాసితుల కోసం రిజర్వు చేయాలని కోలిండియా సంస్థ పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వశాఖలకు ప్రతిపాదించింది. సి.ఐ.ఎల్. డైరెక్టర్ ఎస్.సి.ఝా, నవంబర్ 2009న జరిగిన 34వ కోలిండియా ఆవిర్భావదినోత్సవంలో ప్రసంగిస్తూ ఈ విషయాలు వెల్లడించారు. కంపెనీ కార్మికులు, భూములు కోల్పోయిన ప్రజలకోసం, 5 శాతం షేర్లను కేటాయించడం వలన వారు కూడా పరిశ్రమ అభివృద్ధిలో భాగస్వాములు అవుతారు. అంతేకాక పునరావాస, పునర్‌నిర్మాణ కార్యక్రమాలు కూడా అమలు అవుతాయని పేర్కొన్నారు. 'కోల్ ఇన్ సైట్' ప్రతినిధి కథనం ప్రకారం 2010 ఏప్రియల్ నెలలో కోలిండియా ఐ.పి.ఓ.కు వెళ్లే అవకాశం ఉంది. ఎంత శాతం షేర్లను అమ్మకాలను ఉంచాలన్నది నిర్ధారించాక వీటి అమ్మకాల గురించి నిష్ణాతులైన అడ్వయిజర్లను నియమించు కోవాలని కోలిండియా భావిస్తోంది. కోలిండియాలో ఇంకా 70 బిలియను టన్నుల బొగ్గు నిధులతోపాటు, 20,000 కోట్ల రొక్కం నిల్వలు కూడా ఉన్నాయనీ స్వదేశీ, విదేశీ ఇన్‌వెస్టర్లు కోలిండియా షేర్ల కొనుగోలుకు ఆసక్తి చూపవచ్చని భావిస్తున్నారు.

### రెండేళ్ల తర్వాత బొగ్గు ధరలు పెంచిన కోలిండియా

కోలిండియా కంపెనీ అక్టోబర్ 6, 2009 నుంచి తన బొగ్గు ధరలను పెంచింది. డిసెంబర్ 13,2007లో చివరిసారిగా బొగ్గు ధరలను పెంచిన ఈ సంస్థ ఈసారి సగటున 11 శాతం మేర బొగ్గు ధరలు పెంచింది. అయితే ఈస్ట్రన్ కోల్‌ఫీల్డు (ఇ.సి.ఎల్.) భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ (బి.సి.సి.ఎల్.) ఆర్.ఓ.ఎం బొగ్గు కనీస ధరను 15 శాతం పెంచగా, మిగిలిన అనుబంధ కంపెనీలు బొగ్గు ధరను 10 శాతం పెంచింది.

### కోల్ గ్యాసిఫికేషన్‌పై ప్రత్యేక దృష్టి : రష్యా సహకారంతో ప్రాజెక్టులు

పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని దేశంలో అటవీప్రాంతం కింద నిక్షిప్తమై ఉన్న బొగ్గునిల్వలను కోల్ గ్యాసిఫికేషన్ ప్రక్రియద్వారా వినియోగంలోకి తేవాలని కేంద్రం యోచిస్తోంది. కేంద్ర బొగ్గుశాఖ మంత్రి శ్రీ ప్రకాశ్ జైస్వాల్ దీనిపై వివరిస్తూ పర్యావరణ హిత మైనింగ్ ప్రక్రియద్వారా వినియోగం లోకి రాకుండా పోతున్న 60 శాతం బొగ్గు నిల్వలను ఇంధన రూపంలోకి మరల్చదలిచామనీ, కోల్ గ్యాసిఫికేషన్‌లో 30 ఏళ్ల అనుభవం గల రష్యాలో ఈ విషయంపై సంప్రదింపులు జరువుతున్నామన్నారు. ఇప్పటి కోలిండియా గెయిల్ సంస్థలు, కోలిండియా ఓపెన్ ఓ.సీలు కూడా కోల్ గ్యాసిఫికేషన్‌పై 50:50 శాతం భాగస్వామ్యంతో పనిచేయడానికి నిర్ణయాలు తీసుకొన్నా, ఇంకా కార్యాచరణ మొదలుకాలేదు. కేంద్రం చొరవతో మరోసారి తాజాగా చర్చలు ప్రారంభించనున్నామని కోలిండియా ప్రతినిధులు అంటున్నారు.

### రిలయన్స్ నుంచి 16 విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు : 33,780 మె.వాట్ల వీటిలో 7 థర్మల్, 2 గ్యాస్, 7 హైడ్రో విద్యుత్ కేంద్రాలు

రిలయన్స్ (అనిల్ అంబానీ గ్రూపు) నుంచి 16 విద్యుత్ కేంద్రాల నిర్మాణ పనులు నిర్దేశించుకొన్న ప్రణాళిక ప్రకారం పూర్తిచేస్తున్నారు. వీటిద్వారా మొత్తం 33,780 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికానుంది. మొత్తం 16 భారీ, మధ్యతరహా విద్యుత్ కేంద్రాల్లో 7 ప్రాజెక్టులు బొగ్గుతో నడిచే థర్మల్ కేంద్రాలు కాగా 7 ప్రాజెక్టులు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు, రెండు గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులు ఉన్నాయి. రిలయన్స్ కంపెనీ దేశవ్యాప్తంగా స్థాపించే ఈ కేంద్రాల్లో ఉత్పత్తి వారీగా చూస్తే పశ్చిమ భారతదేశంలో 12,520 మె.వా. ఉత్తర భారతదేశంలో 9,080 మె.గా., ఈశాన్య థర్మల్‌లో 4,220 మె.వాట్లు, దక్షిణ భారతదేశంలో 4,000 మె.వాట్లు, తూర్పు భారతదేశంలో 3,960 మె.వాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. రిలయన్స్ సంస్థ తూర్పు సముద్ర తీరంలోనూ కృష్ణా గోదావరి బేసిన్ వద్ద (ఆంధ్రప్రదేశ్) ఏర్పాటు చేసే రెండు గ్యాస్ ఆధారిత ప్రాజెక్టుల ద్వారా దాదాపు 10,250 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి కావడం గమనార్హం.

### 12వ పంచవర్ష ప్రణాళికకు లక్ష మెగావాట్ల విద్యుత్ రాష్ట్రాల సహకారం కోరిన కేంద్రం

"2020 నాటికి అందరికీ విద్యుత్తు" నినాదాన్ని నిజం చేయడానికి కేంద్రంతో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలవారు తమ సహకారం అందించాలని కేంద్ర విద్యుత్‌శాఖమంత్రి శ్రీ సుశీల్‌కుమార్ షిండే పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన అన్ని రాష్ట్రాల కేంద్రపాలిత ప్రాంతాల విద్యుత్ మంత్రుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. 11వ పంచవర్షప్రణాళికలో 80,000 మెగావాట్ల ఉత్పత్తిని 12వ ప్రణాళికలో లక్ష మెగావాట్ల అదనపు ఉత్పత్తిని సాధించాల్సి ఉంటుందనీ, దీనికి ఉమ్మడి కృషి, చొరవ అవసరమని పిలుపునిచ్చారు.

### థర్మల్ విద్యుత్ కేంద్రాలకు కొత్త బొగ్గు లింకేజి పాలసీ

కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ 12వ పంచవర్ష ప్రణాళిక కాలంలో అనుసరించాల్సి ఉన్న కొత్త బొగ్గు లింకేజీ పాలసీని ప్రకటించింది. దీని ప్రకారం బొగ్గు కంపెనీలు మొత్తం ఉత్పత్తి అయ్యే బొగ్గులో 60 శాతాన్ని పక్కకుపెట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బొగ్గు ఉత్పత్తి సంస్థలకు సరఫరా చేయాల్సి ఉంటుంది. 35 శాతం బొగ్గును స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులు (ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్ ఐ.పి.పి.ఎస్)కు ఇవ్వాల్సి ఉంటుంది. మిగిలిన 5 శాతం బొగ్గును కాప్టిన్ పవర్ ప్లాంటులను ఇవ్వాల్సివుంటుంది. దేశంలో 12వ పంచవర్ష ప్రణాళికలో అత్యధిక స్థాయిలో పెరగనున్న విద్యుత్ వినియోగం, కొత్తగా నిర్మాణంలో ఉన్న విద్యుత్‌సంస్థలను దృష్టిలో ఉంచుకొని ఈ పాలసీని రూపొందించారు.

## సిరులొలికే సింగరేణి

ఖమ్మం జిల్లాలో వెలసిన బంగారమా
సిరులొలికే మా తల్లి సింగరేణి నీ నామం
పల్లవి: వందనాలు వందనాలు అందుకోవమ్మా మా సింగరేణి
కల్పతరువు మాయమ్మ సింగరేణీ
కార్మికులకు ధనదేవత లక్ష్మివి నీవే... ॥వందనాలు॥
చరణం:పొద్దుపొద్దున లేచి - వేగిరమే సిద్ధమయ్యి ॥వేగిరమే॥
చద్దిమూట గట్టుకొని - సైకిలెక్కి గదికి వచ్చి ॥సైకిలెక్కి॥
అధికారుల సలహాలు - అనుదినమూ పాటించి ॥అనుదినము॥
గనిలోన పనిలోన - కష్టించి శ్రమకోర్చి ॥కష్టించి॥
అధునాతన యంత్రాలతో - అధికంగా బొగ్గుతీసి ॥అధికంగా॥
చరణం:ఇంట్లోన గనిలోని - క్రమశిక్షణ పాటిస్తాం ॥క్రమశిక్షణ॥
అలుపెరుగక సొలుపెరుగక - ప్రతిదినము పనిచేస్తాం ॥ప్రతి॥
అక్షరాలు నేర్చుకొని - అన్నింటా ముందుంటాం ॥అన్నింటా॥
కులమతాలను వదిలి - కలిసి మెలిసి పనిచేస్తాం ॥కలిసిమెలిసి॥
రక్షణ సూత్రాలతో - ప్రమాదాలు నివారించి ॥ప్రమాదాలు॥
నేలతల్లి కడుపులోని నల్లని బంగారం తీసి
మా జీవితాలను ఆనందం చేసుకుంటాం. ॥వందనాలు॥

**- కె.రాజలింగయ్య,** ఎస్/గార్డ్, ఆర్.జి.-3, ఆర్.నం.2129177

## పులకింత



అందమైనది సుందర ప్రకృతి
కాలుష్యంతో కప్పబడింది దాని ఆకృతి
కాపాడుకుంటేనే మనకు పురోగతి
చెట్లు తోడులేకుంటే అధోగతి
గళగళపారే సెల ఏరులు...
ఒంకలు తిరిగిన డొంకలు
కోయిల పాటల కమ్మని రాగాలు
కానా! మరి అవి ప్రకృతి అందాలు.
కాని!
ఫ్యాక్టరి గొట్టాలనుండి వెలువడే పొగలు...
సన్నగిల్లును ఆకాశంలో హోజోను పొరలు
భరించలేము ఇక వేసవి పగలు...
విరజిమ్మే సూర్య ప్రతాప వేడిమి సెగలు
నరికి నిర్లక్ష్యం చేసిన వనాలు
మనకు కురియవసలే వానలు
ఋతుపవనాలకు ఆధారం చెట్లు
వృక్షసంపదే దేశసంపదకు మెట్లు.
మనం సింగరేణి కార్మికులం
ప్రగతి బాటకు వారసులం
రక్షణోత్పత్తి మన లక్ష్యం
పర్యావరణ పరిరక్షణ మన లక్షనం
చేయిచేయి కలిపితే చప్పట్లు...
మొక్కకు మొక్కతోడైతే తీరును నీటి ఇక్కట్లు
నీవు... నేను ఏకమైతే .... నిజం
పచ్చదనంలో పులకరిస్తుంది ... ఈ జగం.

**- బొట్టుపల్లి వెంకటేశ్వర్లు,** 4058526, హెచ్.ఓ.పి.,
మణుగూరు, ఖమ్మం జిల్లా.

## ఇదీ సంగతి

ఫోటోగ్రఫి నేర్చుకున్న రవివర్మ స్వయం ఉపాధి పథకం క్రింద లోన్ తీసుకుని ఒక ఫోటో స్టూడియో పెట్టుకున్నాడు.

కొంత కాలం గడిచిన తరువాత ....

కాళ్ళకు, చేతులకు కట్లతో, కుంటుతూ నడుస్తున్న రవివర్మని చూసి అయ్యో యాక్సిడెంట్ అయినదా అడిగాడు స్నేహితుడు రాజ్‌కుమార్.

లేదురా... పోయిన వారం ఒక చావు ఫోటో తీయడానికి వెళ్లి పొరపాటున స్మైల్ ప్లీజ్ అన్నా అంతే, బంధువులందరూ కలిసి చితక బాదారు అసలు విషయం చెప్పాడు రవివర్మ.

## బాబోయ్ నలభైమంది దొంగలా

రాంబాబు, సుందరం, వెంకట్‌లు ముగ్గురూ బార్‌లో మందు కొడుతూ కూర్చున్నారు. మనిషికి రెండు పెగ్గులు పుచ్చుకున్నాక ఫ్యామిలీ విషయాలపై మళ్లింది. సంభాషణ మా ఆవిడ ఇద్దరమ్మాయిలు సినిమా చూసి వచ్చిన తెల్లవారే ఇద్దరమ్మాయిల్ని కన్నది, హుందాగా చెప్పాడు లక్ష్మణ్‌రావు.

ఓస్ అంతేనా? నేను దశరథుడి వేషం కట్టిన తెల్లవారే నా భార్య నలుగురు అబ్బాయిల్ని కన్నది వారి పేర్లు కూడా రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులని పెట్టాను మరింత గొప్పగా చెప్పాడు సుబ్బారావు. ఆగండ్రా..... నీయమ్మ..... నేను తాగింది దెబ్బకేదిగింది. నేను వెంటనే వెళ్లి మా ఆవిడని సినిమాకు వెళ్లకుండా ఆపాలి....... తను ఈ సెకండ్ షోకే ఆలీబాబా నలభై దొంగలు సినిమాకెళ్తానంది, ఇప్పటికే దొంగలు పడ్డారేమో.... కేకలేస్తూ పరుగులు తీశాడు రాజేశ్.

**- రేణికుంట శ్రీనివాస్.**

## బొగ్గుపెల్ల

గని కార్మిక ఘర్మ బలం
భూమాత ప్రసవ వేదన ఫలం
మా బంగారమా .....
మా వజ్రమా .....
నల్లని రంగు శోభతో
తెల్లని వెలుగును ప్రసరిస్తున్నావ్
ధగధగలకు - భుగభుగలకు
ఊపిరి నిస్తున్నావ్
లక్షలాది మందికి
పట్టెడన్నాన్నీ ... ప్రసాదిస్తున్నావ్
ధనమై - ఇంధనమై
ప్రగతి రథ చక్రాలను
ఇరుసులై సాగుతున్నావ్
విలయం నుండి ... విధ్వంసం నుండి
ప్రళయం నుంచి ... ప్రకంపం నుంచి
నీ ఆవిర్భావం -
అక్షయపాత్రవు ... కామధేనువు
ఏ పేరుతో పిలిచినా
'సిరి' కి మారు పేరు నీవు
శతాబ్దాల నాడే పుట్టిన నీకు
ఇంకా - వందల వసంతాల ఆయువు
నీ జననం - నీ గమనం
ఎన్నో పరిశ్రమలకు ప్రాణ వాయువు
ఎందరికి ఆదరిస్తున్నావో ...
ఎంతమందిని చేరదీస్తున్నావో ...
గ్రామసీమలనుండి - గని సీములకొచ్చిన
కర్మ వీరులను - కన్నబిడ్డల్లా చూచుకున్నావ్
గర్భంలో దాచుకున్నావ్
నిన్ను - తియ్యాలన్నా ... మొయ్యాలన్నా
తల్లి కడుపులో కెళ్ళినట్లే ...
నిగనిగా మెరిసే నీ - నిగారింపు వెనుక
శ్రామికుడి స్వేద గంధం
పాతాళం నుండి పైకొచ్చిన
నీ గుండ్రని ముఖం పైన
అమర కార్మికుడి రుధిర సంతకం
నిన్ను ... ముద్దాడకుండా
నిను జూసి మురిసిపోకుండా
ఉండలేక పోతున్నాం ...
చేతులెత్తి మొక్కుతున్నాం ...
మోకరిల్లుతున్నాం
నీ చేతి ముద్ద తింటున్నందుకు ....

**- కె. స్వామి,** క్లర్క్, జి.డి.కె.

సార్, స్ఫూర్తి పుస్తకం చదివి చాలా సంతోషించినాను. 'మూగ, చెవిటి పిల్లలచేత' అనే శీర్షిక చాలా బాగుంది. అలాంటి పిల్లల సేవ చేయాలంటే ఎంతో సంతోషంగా ఉంటుంది. మన సింగరేణిలో ఉద్యోగం చేస్తూ, ఇలాంటి సేవ చేయు వారి గురించి తెలుసుకొన్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది.

**- ఆర్. శ్రీనివాస్, ఎస్.డి.సి. ఆపరేటర్.**

అయ్యా! స్ఫూర్తి పుస్తకము నేను చదివి చాలా సంతోషించినాను. అందులోని విషయాలు చాలా ఉన్నాయి. ఇంతమంచి విషయాలు తెలిపినందుకు మీకు కృతజ్ఞతలు. పిల్లల్ని డాక్టరు చేసినవారు, ఇంజనీర్లని చేసినవారి గురించి తెలిపినందుకు, నేను కూడా మా పిల్లలని అలానే చేయాలని నిర్ణయించుకున్నాను. ఇలాంటి పుస్తకం ద్వారా ఇంకా అనేక విషయాలు తెలియజేయాలని కోరుతున్నాను.

**- జి. గోపాల్, జనరల్ మజ్దూర్, ఇల్లందు.**

అయ్యా! స్ఫూర్తి పుస్తకం చదివాను. అందులోని అన్ని విషయాలు తెలుసుకున్నాను. "జనరల్ మజ్దూర్ నుండి జనరల్ మేనేజర్" అనే శీర్షిక చాలా బాగా వచ్చింది. ప్రస్తుతం అలాంటివారు కూడా ఉన్నారంటే ఎంతో సంతోషంగా ఉంది. ఇలాంటివి ఇంకా తెలియజేయాలని నాయొక్క మనవి.

**- ఎన్. శ్రీనివాస్, లారిమొకద్దాం, ఇల్లందు.**

సింగరేణీయుల సమాచారం "స్ఫూర్తి" ప్రత్యేక సంచికలో వెలువడిన "నా కొడుకులు ఇతరులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారు" అనే శీర్షిక చదివాను. 1976లో ఉద్యోగంలో చేరిన 'హేమర్‌మెన్' శ్రీ మొయిన్ తన చిన్నతనంలో అష్టకష్టాలుపడి తన పిల్లల్ని ఉన్నత చదువులు చదివించి వారు బతకడమే కాకుండా మరికొంతమందికి వారివద్ద ఉపాధి కల్పించడం సింగరేణీయులమైన మనం గర్వించదగ్గ విషయం. అంతేకాకుండా వారు మన సింగరేణికే కాకుండా యావత్ భారతదేశానికే గర్వకారణం.

తన ఇద్దరు కొడుకులు సాఫ్ట్‌వేర్ కంపెనీలను స్థాపించి కూతురు ఎస్.ఐ.గా ఉద్యోగం సంపాదించి ప్రజాసేవలో తమవంతు పాత్ర నిర్వహిస్తున్న శ్రీ మొయిన్ కూతురు, కుమారులు మన సింగరేణి సంస్థ కీర్తి పేరు ప్రతిష్ఠల్ని భారతదేశంలో దశదిశలా వ్యాపింపచేస్తున్న వారికి నాయొక్క హృదయపూర్వక అభివందనలు.

అంతేకాకుండా సింగరేణిలో ఉద్యోగాలు చేస్తూ సినిమాలలో పాటలు రాసిన జాకబ్, స్వామి, లక్ష్మినారాయణ, నారాయణ, సత్యనారాయణల్ని అభినందిస్తున్నాను. ఇదేకాకుండా సింగరేణిలో ఉద్యోగాలు చేస్తూ వివిధరంగాలలో వారి నైపుణ్యాన్ని కనబరుస్తున్న సింగరేణి కార్మికులు మరియు వారి పిల్లల యొక్క నైపుణ్యాన్ని ఇటువంటి పుస్తకాల ద్వారా సింగరేణి ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేను భావిస్తున్నాను.

**- ఆరెపల్లి శ్రీనివాస్, జనరల్ మజ్దూర్, జి.డి.కె. 5 ఇంక్లైన్.**

స్ఫూర్తి పుస్తకం నేను చదివాను. చదువులేకున్నా శాస్త్రీయ సంగీతం, సినిమాపాటలు రాసిన మన సింగరేణి రచయితలు, ఇంకా ఎన్నో చదివాను. అందులో జనరల్ మజ్దూర్ నుంచి జనరల్ మేనేజరు స్థాయికి అనే శీర్షిక చాలా బాగుంది. ఇలాంటి విషయాలు సేకరించినందుకు మీకు నా ధన్యవాదాలు.

**- ఎం.రాజేందర్, జనరల్ మజ్దూర్, ఇల్లందు.**

స్ఫూర్తి పుస్తకం నేను చదివాను అందులో చాలా ఆసక్తికరమైన విషయాలు తెలిసాయి. సామాజిక సేవలో మూగచెవిటి పిల్లల సేవకు అంకితం శ్రీ ప్రసాద్ కుటుంబం తినే శీర్షిక నాకు చాలా బాగానచ్చింది. ఇలాంటి విషయాలు ఇంకా తెలియజేయాలని ఆశిస్తున్నాను.

**- ఎ. సూర్యప్రకాశరావు, సీనియర్ ఎం.ఎస్., ఇల్లందు.**

స్ఫూర్తి అనే పుస్తకం చాలా బాగుంది. అందులోని విషయాలు చాలా మంచిగా ఉన్నాయి. ఇలాంటి పుస్తకాలు మరికొన్ని రావాలి. తెలియని విషయాలు చాలా తెలిసాయి. గనులలో జరుగుతున్న మార్పుల గురించి గనిలో పనిచేయుచున్న పిల్లల ఉన్నతస్థాయి ఉద్యోగాల గురించి తెలుపడం వల్ల చాలా విషయాలు తెలిసాయి. ఈ స్ఫూర్తి పుస్తకం ఎంతో ఆదర్శదాయకం.

**- ఆర్.శ్రీనివాస్, ఎస్.డి.ఎల్. ఆపరేటర్, ఇల్లందు.**

స్ఫూర్తి ప్రత్యేక సంచికలో ప్రచురించిన సమాచారంలో ఉన్న ఎందరో మహానుభావులు సింగరేణి తల్లి ముద్దుబిడ్డలైన కళాకారులకు మరియు వివిధ వృత్తులలో తమ ప్రతిభాపాటవములను ప్రదర్శించిన ఎందరో మహానుభావులకు నా హృదయపూర్వక అభినందనలను తెలియ చేస్తున్నాను. ఇంతమంది మన సింగరేణి సంస్థలో ఉన్నారని తెలియచెప్పిన మన సింగరేణి సమాచార పత్రిక ఎడిటర్ గార్కి నా ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాను. కనులవిందుగా, సింగరేణి పాఠకులకు ఆకర్షించే విధముగా కొత్తవారికి అనగా సింగరేణీయులు కాని వారికి కూడ మన సమాచారము అందించినందులకు సింగరేణీయునిగా చెప్పలేని, వ్రాయలేని, సంతోషమును వ్యక్తపరుస్తున్నాను.

మన టి.వి. కార్యక్రమములలో మన కంపెనీ కళాకారులకు ఎక్కువ ప్రోత్సాహము ఇవ్వాలని, అభిరుచివున్న కళాకారులకు శిక్షణ ఇచ్చి వివిధ కార్యక్రమములలో వారికి ఉపయోగించుకొని, నూతన కార్యక్రమములు చేపడతారని, పాత కొత్త కళాకారులకు ఒక వేదికగా ఉంటుందని భావిస్తున్నాను.

**- కె.యల్.బి.రావ్, స్పెషల్ గ్రేడ్ క్లర్క్, ఇంటర్నల్ ఆడిట్ డిపార్ట్‌మెంట్, రామగుండం.**

**ఎస్.ఎం.ఎస్. అభిప్రాయాలు**

స్ఫూర్తి స్పెషల్ ఎడిషన్ ఎక్సలెంట్‌గా ఉంది. ఇది మరెందరో సింగరేణీయులకు స్ఫూర్తిగా నిలుస్తుందని నమ్ముతున్నాను.

**- ఎం.డి. అక్రముద్దీన్, ఎ.ఎఫ్.ఎం. (మెకానికల్ ఓ.సి.-3) రామగుండం-2.**

స్ఫూర్తి పుస్తకం నిజంగానే స్ఫూర్తిదాయంకగా ఉండి మమల్ని ఎంతో కదిలించింది.

**- కండె రాజన్న, సన్‌రైజ్ అక్షరదీపిక, ఎలక్ట్రిషియన్, ఓ.సి.-1.**

స్ఫూర్తి సంచిక బాగుంది. ఈ పుస్తకంలోని స్ఫూర్తిదాయక కథనాలు మాకు కూడా స్ఫూర్తినిస్తున్నాయి. సంచిక అందరికీ అందేట్లు చూడగలరు.

**- అబ్దుల్ అక్రమ్, ఎలక్ట్రిషియన్, గోలేటి 1ఎ, బెల్లంపల్లి.**





1957 జూలై 4న అప్పటి మన రాష్ట్రపతి శ్రీ డా॥ రాజేంద్రప్రసాద్ కొత్తగూడెం ఏరియాను సందర్శించినప్పటి ఫోటో ఇది. ఈ సందర్భంగా ఇల్లందు క్లబ్‌లో ఆయన నాటిన మొక్క మహా వృక్షమైన దృశ్యాన్ని పక్క ఫోటోలో చూడవచ్చు. **కూర్చున్నవారిలో ఎడమనుంచి కుడికి :** శ్రీమతి టి.సి.మెహతా, శ్రీమతి బేగ్, శ్రీ ఎస్.కె.నర్గొందకర్, శ్రీమతి నర్గొందకర్, శ్రీమతి పద్మజానాయుడు, శ్రీ వినాయక్‌రావు కరాట్కెర్ (మెంబర్/ఫైనాన్స్) మంత్రి, శ్రీమతి వైద్య, డా॥ రాజేంద్రప్రసాద్ (భారత రాష్ట్రపతి), శ్రీ బూర్గుల రామకృష్ణారావు (ముఖ్యమంత్రి–ఆంధ్రప్రదేశ్), శ్రీమతి రామ్‌దులారి (డా॥ రాజేంద్రప్రసాద్‌గారి సోదరి), శ్రీ ఎం.టి.జగతియంత్ (సి.ఎం.డి., ఎస్.సి.సి.ఎల్.), శ్రీ కేశునాథ్‌రావు వైద్య (స్పీకర్), శ్రీమతి ఎ.కె.సేని, (ప్రసిడెంట్/బాడీగార్డ్), శ్రీమతి నిర్మల కాలె, శ్రీ సేన్ సి.ఇ.

1961లో ఝరియా రెస్క్యూ స్టేషన్‌లో శిక్షణ పొందిన మన సింగరేణి బృందం ఫోటోను రిటైర్డ్ డి.జి.ఎం. శ్రీ ఎం.ఎ.హమీద్ సింగరేణీయుల సమాచారంలో ప్రచురణకోసం పంపించారు. నిలబడివున్నవారిలో ఎం.ఎ.హమీద్‌తో పాటు శ్రీ రామ్‌చరణ్, (హెడ్ ఓవర్‌మెన్), శ్రీ రాంధానీ (హెడ్ ఓవర్‌మెన్), శ్రీ రామస్వామి (మైనింగ్ సర్దార్), శ్రీ పత్యపన్ (హెడ్ ఓవర్‌మెన్), శ్రీ సజిద్ హుస్సేన్, (హెడ్ ఓవర్‌మెన్), శ్రీ శ్రీనివాసరావు (ప్రోమైనింగ్ అఫిషియల్) ఉన్నారు.

కూర్చున్నవారిలో శ్రీ ముఖర్జీ (సూపరింటెండెంట్), శ్రీ జి.వి.పి. (డిప్యూటి), శ్రీ సర్కార్ (ఇన్‌స్ట్రక్టర్).



## 50 ఏళ్ళనాటి ఫోటో



1972లో కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలోని ఒక దృశ్యం. వేడుకల సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమములతోపాటు గజరాజు విన్యాసాలను కూడా ఇక్కడ ప్రదర్శించారు.

# సింగరేణి కుటుంబం



మణుగూరులో ఓపెన్‌కాస్ట్ గనిని సందర్శిస్తున్న సింగరేణి ఎంప్లాయీస్ వైవ్స్ అసోసియేషన్ (సేవా) సభ్యులు.



కొత్తగూడెం కార్పొరేట్‌లో విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై చర్చావేదిక నిర్వహిస్తున్న సింగరేణి గృహిణులు.



కొత్తగూడెంలో కార్మికులకు, వారి కుటుంబీకులకు ఆరోగ్య అవగాహన కల్గిస్తున్న అధికారులు, వైద్య సిబ్బంది.



ఆగస్టు 27 నుంచి 31 వరకు జరిగిన పెట్రోలింగ్ లీడర్స్ ట్రైనింగ్ క్యాంప్‌లో పాల్గొన్న మన స్కౌట్స్ & గైడ్స్.



మణుగూరు ఏరియాలో జరిగిన షటిల్ బ్యాట్‌మింటన్, టెన్నికాయిట్ టోర్నమెంట్ టీమ్ ఛాపింయన్‌షిప్ బహుమతి ప్రదానం.



రామగుండం-1లో పర్యావరణ చైతన్యంతో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, కార్మికులు, అధికారులు.



భూపాలపల్లిలో స్వయం ఉపాధి యూనిట్లు పెట్టుకుంటున్న యువతీ యువకులకు రుణాల పంపిణీ కార్యక్రమం.



మణుగూరులో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో భాగంగా కాంట్రాక్ట్ వెహికిల్‌ని ప్రారంభిస్తున్న దృశ్యం.

# ప్రగతి పథంలో కొన్ని కార్యక్రమాలు

## కొండాపురం భూగర్భగని ప్రారంభం





మణుగూరు ఏరియాలో కొత్తగా నెలకొల్పనున్న కొండాపురం భూగర్భగనిని మన ఛైర్మన్ & ఎం.డి. శ్రీ ఎస్.నర్సింగ్‌రావు అక్టోబర్26న ప్రారంభించారు. ఓపెన్‌కాస్టు 3 గని నుంచి పంచ్ ఎంట్రీల ద్వారా ఈ గనికి సొరంగమార్గాలు చేస్తూ బొగ్గు ఉత్పత్తి చేయనున్నాము. పంచ్ ఎంట్రీ వద్ద రోడ్ హెడ్డర్‌ను డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ జె.వి.దత్తాత్రేయులు ప్రారంభించారు. కార్యక్రమంలో మన డైరెక్టర్లు శ్రీ ఇ.వి.కృష్ణారెడ్డి, శ్రీ డి.ఎల్.ఆర్.ప్రసాద్, శ్రీ ఐ.వి.ఎన్.ప్రసాదరావులతో పాటు గుర్తింపు కార్మిక సంఘం ఎ.ఐ.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

**కొత్తగని విశేషాలు:** 1. గని కాల పరిమితి :- 21సంవత్సరాలు 2. అంచనావ్యయం :- రు.19.29 కోట్లు 3. తీయనున్న బొగ్గు నిల్వలు :- 83 లక్షల టన్నులు 4. బొగ్గు గ్రేడ్ :- 'బి' 5. పనిచేసే ఉద్యోగుల సంఖ్య: - 1100 మంది.

## సత్తుపల్లి జె.వి.ఆర్.ఓ.సి.లో ప్రీ-వేయ్ బిన్ లోడింగ్ సిస్టం ప్రారంభం





కొత్తగూడెం ఏరియా పరిధిలోని జె.వి.ఆర్.ఓసీ (సత్తుపల్లి) గనికి అనుబంధంగా ప్రి-వెయ్ బిన్ లోడింగ్ సిస్టంను యాజమాన్యం నిర్మించింది. ట్రక్కుల్లోకి బొగ్గుని వేగంగా, ఖచ్చితమైన తూకంతో లోడ్ చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ ఆధునిక లోడింగ్ సిస్టంను ఆగస్టు 15 స్వాతంత్ర్యదినోత్సవం నాడు మన ఛైర్మన్ అండ్ ఎం.డి. శ్రీ ఎస్.నర్సింగ్‌రావు ప్రారంభించారు.



భూపాలపల్లి ఏరియాలోని జంగుపల్లిలో ఎక్స్‌ప్లోరేషన్ డ్రిల్లింగ్ మిషన్‌ను డైరెక్టర్ ప్లానింగ్ & ప్రాజెక్ట్స్ శ్రీ డి.ఎల్.ఆర్. ప్రసాద్ నవంబర్ 23వ తేదీన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.కిషన్‌రావు, రామగుండం-1 చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ ఎ.మనోహర్‌రావు, డి.జి.ఎం. (సర్వే) శ్రీ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



తేది.16.09.2009న డైరెక్టర్ (పా) శ్రీ కె.వి.రమణ, ఐ.ఏ.ఎస్. మణుగూరు ఏరియాలో పర్యటించారు. తొలుత జి.ఎం. కార్యాలయంలో ఏర్పాటు చేసిన మణుగూరు భౌగోళిక రూప మోడల్ రూంను సందర్శించారు. ఆ తరువాత ఓ.సి.-2 వ్యూ పాయింట్‌ను చేరుకొన్న డైరెక్టర్‌గారికి బొగ్గు ఉత్పత్తి మరియు ఉత్పాదకతల గురించి సంబంధిత అధికారులు వివరించారు.

Printed & Published by : Sri S. Chandra Sekhar, C.P.R.O. on behalf of Singareni Collieries Company Ltd.
Singareni Bhavan, PB No. 18, Red Hills, Hyderabad-500 004. A.P. Printed at : Sairam Printers, Hyderabad. Tel : 23232316